స్టాకిస్టులు: గోకులదాస్ ఏజన్సీ, రాజధాని టూరిస్టు హోమ్, ఈస్టఫోర్టు లోపల, త్రివేండం. యస్. యస్. మణియన్, గాంధి బజార్ రోడ్, పాల్గాట్. కేరళ. హెచ్. ఆనీరాజ & కో, మద్రాసు. ఫోన్: 846473

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 – 1972

గంటల పంచాంగం

శ్రీ రక్తాక్షినామ సం. శ్రావణ శు. ఏకాదశి : మంగళవారం

1984వ సం. ఆగస్టు 7: మంగళవారం, శు. ఏకాదశి : సా. 5.36, జ్యేష్ఠ : వ. 11.04, వర్జ్యం : సా. 7.22 మొదలు 9.02 వరకు.

1984వ సం. ఆగస్టు 8: బుధవారం, శు. ద్వాదశి : సా. 5.56, మూల : వ.11.59, వర్జ్యం: వ.10.19మొదలు11.59వరకు, రా.10.06మొదలు11.47వరకు

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి పేయకునికి మహాయణము పరమ ధర్మవథముల కెల్లన్.
[మహాభారతము]

శ్రీ రక్తాక్షినామ సం. శ్రావణ శు. ఏకాదశి : మంగళవారం

శ్రీ పార్థసారథికి కొత్త పదవి

శ్రీ పార్థసారథి పత్రికా రచయితగా మొదలుపెట్టి ఇతరులు ఎందరివలెనో పరీక్షలు పగయిరాలలో ఉత్తీర్ణులు కాకుండానే భారత దేశం యొక్క విదేశాంగ శాఖలో క్రమంగా "పయికి" వస్తూ చివరికి ఆ శాఖలో ఒక కాబినెట్ మంత్రి పదవి హోదాని సంపాదించుకున్నారు. ఆయనకి పండిత నెహ్రూ అనుగ్రహం మొదటి నుంచీ ఉండేది. ఇప్పుడు పండిత నెహ్రూ కుమార్తె కూడా శ్రీ పార్థసారథి పట్ల ప్రత్యేకమయిన ఆదరణ చూపిస్తున్నారు. శ్రీమతి గాంధీ చుట్టూ సామర్థ్యం, ప్రతిభ కల రాజకీయవాదులు రాణించలేరు. ఆమె తండ్రి మంత్రివర్గంలో సర్దార్ పటేల్ వంటి వారు ఉంటే ఈమె మంత్రివర్గంలో ప్రత్యేకంగా పేరు చెప్పతగిన రాజకీయ నాయకులు ఎవరూ లేరు. ఆమెకి పూర్తిగా విధేయులుగా ఉండే వారిని మంత్రులుగా నియమించి అధికారుల ద్వారా పరిపాలించటం శ్రీమతి గాంధీకి అలవాటు అయిపోయింది. సాధారణంగా పరిపాలనా యంత్రాంగానికి చెందిన వారు రాజకీయాలలో ప్రముఖంగా కనపడరు. కీ. శే దేశ్‌ముఖ్ సంగతి వేరు. ఆయన ఒక గొప్ప అధికారి మాత్రమే కాదు అద్వితీయమయిన ప్రతిభ కల వారుగా పేరు పొందిన వారు. శ్రీమతి గాంధీ నియమించినవారిలో శ్రీ దేశ్‌ముఖ్‌తో సరితూగగలిగిన వ్యక్తులు లేరనే అనాలి. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కొనసాగే అధ్యక్ష పద్ధతిని భారతదేశంలోనూ ప్రవేశపెట్టాలని శ్రీమతి గాంధీ అనుకుంటున్నారు. ఆ దేశంలో అధ్యక్షుడు వివిధ వర్గాలకి చెందిన వక్తులని తమ "మంత్రివర్గం"లో వేసుకుంటూ ఉంటాడు కాని అక్కడ అధ్యక్షుడి మీద అదుపులు ఎక్కువ. అన్ని నియామకాలూ, విధానాలూ శాసనసభలవారి ఆమోదాన్ని పొందాలి. శ్రీమతి గాంధి ప్రధాన మంత్రిగా ఉంటూనే "అధ్యక్ష పద్ధతి విధానాలని అనుసరించటానికి ప్రయత్నిస్తున్నారని అనుకోవాలి. శ్రీ పార్థసారథి సామర్థ్యాన్ని ఎవరూ శంకించలేరు. ఆయన నిజాయతీ కూడా వివాదాలకి అతీతమయినదే కాని, ఆయనని రాజకీయాలలోకి దింపదలుచుకుంటే అనుసరించతగిన పద్ధతులు వేరే ఎన్నయినా ఉన్నాయి. శ్రీమతి గాంధీ అనుచరులు ఎవరూ నిశ్చింతగా తమ విధులని నిర్వహిస్తూ ఉండలేరు. వారు ఏమనుకుంటారో అని శ్రీమతి గాంధీ ఎప్పుడూ వెనుదిసి ఉండరు. విదేశాంగ మంత్రి శాఖలో కొత్త ఏర్పాటు అధికారులలో ఎటువంటి భావాలు కలిగిస్తుందో చూడాలి.

విశాఖ జిల్లా పరిషత్ వ్యవహారం

సక్రమంగా ఎన్నిక అయిన ప్రభుత్వాలని పడగొట్టటం తప్పు అంటూనే శ్రీమతి గాంధీ ప్రతిపక్షాల ప్రభుత్వాలని పడగొడుతూ ఉంటారు. కేంద్రంలో అధికారంలో ఉంటూ కాంగ్రెసు (ఇందిర) వారు రాష్ట్ర ప్రభుత్వాల పతనానికి కారకులు అవుతూ ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉంటూ తెలుగుదేశంవారు జిల్లా పరిషత్తులలో తమకి వ్యతిరేకంగా ఉండేవారు లేకుండా చూసుకుంటున్నారనుకోవచ్చు. తెలుగుదేశం నాయకులు తమ ఉద్దేశాలని మొహమాటం లేకుండా వెల్లడిస్తున్నారు. విశాఖ జిల్లా పరిషత్తులో కాంగ్రెసు (ఇందిర) వారి మధ్య వచ్చిన చీలికల సహాయంతో శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణని పదవిలో నుంచి తొలగించారు. త్వరలో పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తుని కూడా కాంగ్రెసు (ఇందిర) వారి ఆధీనంలో నుంచి తొలగించటానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుగుదేశం నాయకులు తెలుపుతున్నారు. ఇదంతా రాజకీయాలలో ఎప్పుడూ జరిగేదే అనుకోక తప్పదు. ఒకే పార్టీకి చెందినవారే తమ తోటివారికి కొన్ని పదవులు లభిస్తే సహించలేకుండా ఉన్నారు. ఎన్నికలలో ఒక రాజకీయ పక్షానికి చెందిన అభ్యర్థిని ఆ రాజకీయపక్షంవారే ఓడిస్తూ ఉంటారు. శ్రీమతి గాంధీ 1969లో శ్రీ సంజీవరెడ్డి నామినేషన్ కాగితాల మీద సంతకం పెట్టి ఆయన రాష్ట్రపతి కాకుండా చూసుకున్నారు. ఈ విషయంలో ఆమె ఏ మాత్రం రహస్యాన్ని పాటించలేదు. విశాఖపట్నం జిల్లా పరిషత్తు ఉదంతం ఎవరికీ పెద్ద ఆశ్చర్యం కలిగించదు కాని దాని సందర్భంలో వెలువడిన కొన్ని వార్తలు కొంత వినోదం కలిగించగలవు శ్రీ సత్యనారాయణకి వ్యతిరేకంగా వచ్చిన తీర్మానాన్ని బలపరుస్తూ భారతీయ జనతా పార్టీకి చెందిన శ్రీ చలపతిరావు తమకి శ్రీ సత్యనారాయణ మిత్రుడనీ, ఆయన పరిపాలనాదక్షత కలవారని చెబుతూనే శ్రీమతి గాంధీ పార్టీని బలహీనపరచటం తమ పార్టీ ఆశయం కాబట్టి కొందరు కాంగ్రెసు (ఇందిర) వారి తోడ్పాటుతోనే ఆశయం సాధించటానికి ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్నామని అన్నారు. కాశ్మీరులో డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా పతనం సందర్భంలో ఆయన మీద తిరుగుబాటుచేసిన వారిని సమర్థించిన వారు ఎందరో కనపడరు. ఈ సందర్భంలోనే శ్రీ చలపతిరావు జిల్లా పరిషత్తులలో సభ్యులని ప్రభుత్వంవారు నియమించటం సరికాదని ఖండించారు.

బాషా పత్రికలకు ప్రకటనల ఆదాయం: పరిశీలన

ప్రకటనలు ఒక్క పత్రికలలోనే కాదు; రేడియోలో దూరదర్శన్‌లో. సినిమాలలోను యింకా యితర రకాల గోడలమీద రోడ్డుమీద కూడా వెలువడుతూ వుంటాయి. వ్యాపారాభివృద్ధికోసం ప్రకటనలు చేసే మార్గాలు ఎన్నోవున్నాయి. భారతదేశంలో వున్న అన్ని రకాల పద్ధతులలోను కూడా వెలువడే ప్రకటనలకు ఏటా అయ్యే ఖర్చు మొత్తంమీద 809 కోట్ల రూపాయలు. ఈ లెక్కలు 1981 నాటివో తీసినవి. ఇప్పుడు అది యింకొంచెం పెరిగి వుండవచ్చును. ఈ మొత్తంలో మూడింట రెండు వంతులదాకా. పత్రికల వారికే దక్కుతోంది. రూపాయిలలో చెపితే 205కోట్లు!

ఇంటూ ది టైటిస్: ఏ మీడియా ఆడిట్ సర్వే అన్న గ్రంథంలో శ్రీ కె. కురియన్‌గారు రాసిన ఒక అడ్వర్‌టైజుమెంట్ సర్వే వ్యాసంలో పై లెక్కలు సాధికారికంగా పొందుపరచబడ్డాయి. ఈ గ్రంథాన్ని ఎం. వి దేశాయిగారు ఎడిట్ చేశారు ఇందులో పత్రికలు, రేడియో, సినిమా, టెలివిజన్ మున్నగు యితర సాధనాల సమగ్రపరిశీలనానంతరం ప్రకటనలకి సంబంధించి విడి అంశాలమీద. నిపుణులనదగ్గవారి రచనలున్నాయి.

ప్రకటనలద్వారా పత్రికలకు డీమునివాటా లభిస్తున్నది అని మనకి పై లెక్కల్నిబట్టి తెలుస్తున్నప్పటికి ప్రాంతీయ భాషాపత్రికలకు మాత్రం యీ మొత్తంలో తగ్గు మోతాదుపైకం మాత్రం లభిస్తున్నది. ఇంగ్లీష్ పత్రికలకి 63 శాతం దాకా ప్రకటనల ఆదాయాన్ని పంచుకొంటున్నాయి.

సినిమాథియేటర్‌లలో వస్తున్న ప్రకటనల వల్ల ఆదాయం 14 కోట్లరూపాయలు కాగా, రేడియోవారు కూడా సాలీనా 12 కోట్లరూపాయలు రొక్కాన్ని "ప్రచారం"మీద అర్జిస్తున్నారు. దూరదర్శన్‌కు ప్రకటనలమీద ఆదాయం రు. 12 లు.

పత్రికలకు ప్రకటనలు అమితంగా వస్తున్నాయి అనుకుంటున్న రోజులివి. ఆ మాట ఆంగ్లభాషా పత్రికలవల్ల కొంత నిజమేమోగాని, మొత్తం ఆదాయంలో హిందీ పత్రికలవారు కూడా పదిహేనుశాతానికి మించి సంపాదించలేక పోతున్నారు. గుజరాతీ పత్రికలు 8 శాతాన్ని, మరాఠీ, బెంగాలీలు 6 శాతాన్ని మాత్రం మూటగొంటున్నాయి కాని బెంగాలీవారితో సమంగా వున్న తెలుగువారు తమ పత్రికలకు గాని వాటిద్వారా ప్రకటనలకిగాని అంతగా ఆదరణ యివ్వటంలేదు. తెలుగు 3 శాతం, తమిళం నాలుగుశాతం, మళయాళీ పత్రికలు ఒక్కశాతం స్థాయిలోవుండగా తతిమ్మా భాషాపత్రికలు యింకా స్వల్పంగా ఆదాయాన్ని మాత్రం పొందుతున్నాయి.

పత్రికల మనుగడ వాటికి లభించే అడ్వర్‌టైజుమెంట్ రెవిన్యూమీద ఆధారపడుతున్నది అని ఆంగ్లరించినట్లయితే పై లెక్కలు చాలా ఆందోళన కలిగించుతాయి. దేశంలో యింగ్లీష్ భాషకి మంచి ప్రాచుర్యం వున్నదికాని, దానికి మాట్లాడేవారి సంఖ్య ఏ ప్రాంతానికి ఆ ప్రాంతంగా తీసి చూసినా చాలా తక్కువ. అయినా ప్రకటనలన్నీ వాటికే లభించటం గమనించాలి. దీన్ని బట్టి ప్రాంతీయ భాషాపత్రికల మనుగడ క్లిష్టంగానే వున్నదన్నమాట ! బహుశా యీ కారణంగానే పాఠకులు కోరుకునేదంత ఎక్కువ మేరకు ప్రాంతీయ భాషాపత్రికలు సమాచారాన్నిగాని, పై విధ్యాన్నిగాని యివ్వలేకపోతున్నాయి అనే వారు కూడా వున్నారు.

ఆంగ్లభాషలో కాక తతిమ్మా దేశీయభాషలలో వెలువడే పత్రికలమీద బడా ప్రకటనకర్తల "శీతకన్ను"కి యేమైనా ప్రభావం వున్నదేమో పరిశీలించి. చూడాలి అన్నవాదం క్రమేపీ బలం పుంజుకుంటున్నది. ప్రకటనల ప్రభావం పాఠకుల విషయంలో చూద్దాం. ఆంగ్లభాషను వదిలి, ఆ పత్రికలు కొనే పాఠకులమీద, అందులోవచ్చే ప్రకటనలముద్ర గట్టిగా గంభీరంగా పడుతున్నది అని చెప్పవచ్చును. కాని భాషాపత్రికల విషయంచూస్తే ప్రకటనల ప్రభావం చదువరులపై తక్కువ కావటానికి కారణం. యీ ప్రకటనల ప్రతులన్నీ మొదట ఇంగ్లీష్‌భాషలోనే తయారవుతాయి. తర్వాత తతిమ్మా భాషలలోకి మక్కికి మక్కిగా, తర్జుమాతంగా అనువాదం చేయబడి ఆయా పత్రికలకి పారీజేయబడుతూ వుంటాయి. నేరుగా ఏయే భాషల పత్రికలకు ఆయా భాషల హృదయంగల ప్రకటనలు రావటంకూడా అవసరమే!

సరే ; 1981 లెక్కల ఆధారంగా దేశంలోని పత్రికలకు లభ్యమైన నెలవారి అడ్‌వెర్‌టైజుమెంటు ఆదాయాల తతంగమేమిటి చూద్దాం.

భాష	ఆదాయం కోట్ల రూ.లలో	వాటాశాతం	భాష మాట్లాడేవారు (వేలసంఖ్యలో)	దేశంమొత్తంమీద వాటాశాతం
ఆంగ్లం	8.48	62.96	192.	అంతింతమాత్రం
హిందీ	2.33	14.64	162.578	29.7
గుజరాతి	1.28	8.04	25.876	4.7
మరాఠి	0.92	5.78	42.251	7.7
బెంగాలీ	0.88	5.53	44.798	8.2
తమిళం	0.61	3.83	37.690	6.9
తెలుగు	0.46	2.89	44.758	8.2
కన్నడ	0.32	2.01	21.708	4.0
ఉర్దూ	0.28	1.76	28.608	5.2
మళయాళం	0.17	1.07	21.938	4.0
ఒరియా	0.10	0.63	19.855	4.0
పంజాబీ	0.08	0.50	18.450	3.0
అస్సామీ	0.05	0.31	8.959	1.6
సింధీ	0.01	0.06	1.677	0.3

శ్రీమరియన్ పరిశోధనలవలితంగాభాషాపత్రికలకు ప్రకటనల వలన ఆదాయం ఎంత దమనీయంగా వున్నదో అర్థం అవుతున్నది. పత్రికలకు వాటి ప్రతులఅమ్మకం వలన వచ్చే ఆదాయం సరిపోయినట్లయితే యీ ప్రకటనల ఆదాయం పులగంమీద పప్పులాగా వుండేదేమోగాని, మన దేశంలో ప్రకటనలు లేకుండా బ్రతుకుతున్న బ్రతకగల పత్రికలు లేవనే చెప్పాలి. ఒక్కటో రెండో ప్రయోగాత్మకంగా వెలువడుతున్నాయి అంటే అది వేరే విషయం. ప్రకటనలను యిచ్చేవారు పత్రికల పద్యులేషన్ చూస్తారు. యింగ్లీష్ పత్రికలయితే అఖిలభారతస్థాయి అని కూడా యోచిస్తారు. ఏది ఏమైనా భాషా పత్రికలు చదువరులకు యింకా మంచి ప్రమాణాలుగల పత్రికలను యివ్వాలి అంటే వాటి అడ్‌వెర్‌టైజుమెంట్ రెవిన్యూ పెరగాలి అనడం తప్పదు. ఈ చేదునిజం యిష్టమైనా కష్టమైనా అంగీకరించాలి. ***

ఈనెల 1వ తేదీన గణపవరం సంచాయితి సమితి సర్పంచులు, సభ్యులుకంసి గణపవరం—నిప్పిర రోడ్ దుస్థితి ప్రభుత్వదృష్టికి తీసుకురావటానికి "రాస్తారోకో"చేసి వాహనములు ఆపివేసిన దృశ్యం. దిగువ వారిని పోలీసులు నిర్బంధంలోకి తీసుకొనపోయే ముందు దృశ్యం.

కార్యకర్తలు కాంగ్రెసు పటిష్టతకు కృషి చేయాలి

అవనిగడ్డ, ఆగస్టు 6: స్థానిక రోటరీ కళ్యాణ మండపంలో అవనిగడ్డ, అల్లవరం శాసనసభ నియోజక వర్గ కాంగ్రెస్ (ఐ) కార్యకర్తల సమావేశం జరిగింది. సభకు శ్రీ శిరంగ కుక్కుటేశ్వరరావు అధ్యక్షత వహించారు. మాజీమంత్రి పి. వి. రాఘవులు, మాజీ శాసన సభ్యులు కె. ప్రభాకరరావు అధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా అవనిగడ్డ నియోజక వర్గ పార్లమెంటు సభ్యులు శ్రీ కుసుమ కృష్ణమూర్తి పాల్గొంటూ ప్రస్తుత పరిస్థితులలో కార్యకర్త లందరూ ఏకీభావంగా వుండి కాంగ్రెస్ (ఐ) పటిష్టతకు పాటు పడవలసిందిగా ఉద్బోధించారు.

తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్‌అధ్యక్షులు బోళ్ళ సత్యనారాయణ (ఎం.ఎల్.సి.) సమాయం వీర్రాజు మాజీ మున్సిపల్ చైర్మన్ కె. ఎస్. ఎన్. సాగరం, ఆర్. వి. ఎస్. నూర్యనారాయణ రాజా దేవుల శ్రీనివాసమూర్తి కె. ప్రభాకరరావు, పి. వి. రాఘవులు, ఎన్. వీరాయణ స్వామి కె. వాగభూషణం తదితరులు ప్రసంగించారు.

'బలంవుంజకోడానికే మండలాల ఏర్పాటు

శ్రీ కుసుమ కృష్ణమూర్తి ప్రస్తుత మండలాల ఏర్పాటు ప్రతిపాదన ప్రభుత్వ బలం ఎక్కువ చేసుకొనటంకూగా కనిపిస్తోందని కొన్ని చోట్ల, అన్ని పోకర్యాలు ఉన్న చోట్ల ప్రతిపాదించక వారు మూలగ్రామాల పేర్లు హెడ్‌క్వార్టర్స్‌గా ప్రతిపాదించ బడినవని అటువంటివిషయాలకు ఉపయోగకారిగా వుండవని తాను భావిస్తున్నట్లు చెప్పడం చారు (క)

—o—o—o—

గుండ్రేపులవద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పథకం

కర్నూలు, ఆగస్టు 6: ఇక్కడికి 40 కిలోమీటర్ల దూరంలోని గుండ్రేపుల వద్ద ఎత్తిపోతనిటి పథకం (లిఫ్ట్ ఇరిగేషన్) పథకానికి రాష్ట్ర టూరిజం, పర్యాటక శాఖల మంత్రి శ్రీ మహమ్మద్ షకీర్ శుక్రవారంనాడు శంకుస్థాపన చేశారు.

లేఖలు

వృద్ధవర్గం సమస్యలు

ఆర్యా 2 నెలల క్రితం సుప్రీం కోర్టు ఒక మహత్తరమైన తీర్పు ప్రసాదించారు. ఉద్యోగవిరమణ కాలంతో సంబంధం లేకుండా జీవించిఉన్న (?) పింఛను దార్లందరికు ఉదార పెన్‌షన్ వెసులుబాటు వర్తించ వలెనని.

గుజరాత్ ప్రభుత్వం ఈమేరకు అమలు పరిచింది ఇదుగు పొదుగు తమిళనాడు ప్రభుత్వం తమ 897 జి.ఒ జూన్ 14లో యీవిషయాన్ని అమలులోకి తెచ్చినారు.

ఆంధ్ర ప్రభుత్వం యింతవరకు ఎన్ని విజ్ఞప్తులు సమర్పించినను పత్రికా ముఖంగా ఘోషించినను ఉలుకు పలుకు లేకుండా ఉంది.

ముఖ్యమంత్రి గత సంవత్సరపు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భముగా సాంప్రదాయాన్ని గౌరవిస్తూ గురుర్ బ్రహ్మ గురుర్ విష్ణు గురుదేవో మహేశ్వరః అని తమ దైలాగు ప్రారంభించే సరికి చివరిది విజయం అనుకున్నా మహేశ్వరుడు విభూతి ప్రియుడు. శ్రీ రామారావు యివ్వటానికి విభూతి సమృద్ధిగా ఉందని ప్రకిస్తున్నారు.

అసలు పరిష్కే సమస్య జటిలం ఆర్థికంగా బెడద. కాని అనుకంప గల ఏ ప్రభుత్వము వెనుదీయలేనిది. ప్రభుత్వ వైఖరిని మార్చిస్తే శ్రీ గజపతులు అక్షర లక్షలు యిచ్చిన సాంప్రదాయపు రాజకుటుంబ ప్రతినిధి అయినందున వారసులకైనా అర్థం ప్రాప్తి ఉంటుందనే తృప్తితో యీ వృద్ధులు మహాప్రస్థానం సాగిస్తారు.

ఈ సందర్భంలో నేను చేయదగ్గ సూచన చాలా చిక్కుపిడిపేది న్యాయ బద్ధమైన దిమ్మీ. ప్రతి ఒక్క పింఛను దారు జీతం తర్వాత అమలు జరిగిన పే రివిజన్‌లో స్థిరీకరించి. గ్రాట్యుయిటీ వెంటనే మంజూరు చేసి మొత్తం రాబడిలో సగం పెన్షన్‌గా సుప్రీంకోర్టు తీర్పు నాటినుండి చెల్లించటం దీనివల్ల అంకెల గారడీలు అల్లర్లు పూర్తిగా తగ్గుతుంది న్యాయం చేకూరుతుంది.

కనీస పెన్షన్ రు. 100 కు పెంచటంలో ఉద్యోగ విరమణ చేసిన అధికారులను వారి తాచేర్లాకుటాబడిలో జేడా లేక ఒక గాటిన కట్టేసినట్టైంది కాయింటు కుటుంబ స్వవస్థ విస్మృతి మించి. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఆయారి వృద్ధులు మహా ప్రస్థానం సాగిస్తారు.

సకల పెన్‌షనర్లు దర్పం త్యజించలేక కన్నపిల్లల ఆదరణ కిరువై ప్రభుత్వ విస్మరాయస్థితికి పామరుతూ చూపుతూ ప్రభుత్వంపై ఒత్తిడితేగల సామర్థ్యం సన్నగిల్లి ఆలస పాలనలేక నడుపేసుగలుగా బాధారహితమైన మృత్యువు కోసం ఎదురుతెన్నులుచూస్తూ చావలేని బ్రతుకు బ్రతుకుకొని చావుగా కాలం వెళ్ళదీయటం వృద్ధ మాతాపితలు కిల వారికి తామూ ఒకనాటికి ఈ స్థితికి రాక తప్పదని వారికి సానుభూతి చూపదగినదిగాఉంది.

చతుర్వేదుల లక్ష్మీనరసింహం బాహుబలేంద్రుని గూడెం, గన్నవరం మీదగా (కృష్ణా)

వ్యాయమేనా

ఆర్యా ఇటీవల నిర్వహించబడిన పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌కి హాజరు కావలెనన్న ఎస్ ఎస్. సి. అర్హి సరీగా పాసై ఉంటే అర్హులని ప్రభుత్వం వారు తెలియజేశారు.

మళ్ళీ ఇప్పుడు ఎస్. ఎస్. సి. 60 శాతం (తప్పనిసరిగా) మార్కులతో పాసైనవారే అర్హులగుదురని పత్రికల ద్వారా తెలియజేశారు.

ఒక్కొక్కరు రూ. 300 చొప్పున కోచింగ్ ఫీజుకట్టి కోచింగ్ తీసుకొనియున్నాము. కాని మరు కనీసం ఎంట్రన్సు పెట్టు వ్రాయటానికి కూడా అర్హత లేకుండా చేసి మమ్మల్ని అనామకుల్ని చేశారు. ఇది న్యాయమేనా?

అనామకులైన విద్యార్థి విద్యార్థినీ సంఘం డి. శ్రీ నివాస్ తండ్రి పూర్ణయ్య క్రిష్ణలంక (ద్వారకానగర్) విజయవాడ-18

కోడివందాలు

ఆర్యా, పశ్చిమ 'గోదావరి జిల్లా పీనువరం తాలూకా. శృంగవృక్షం గ్రామములో బ్రాకెట్. పేకాట. కోడివందెములు విచ్చల విడిగా సాగుచున్నవి. గ్రామములో పేదవారు బ్రొద్దస్తామానం కష్టపడి ఈ జూదంలో తగలేస్తున్నారు ఈ జూదం వలన ఎక్కువగా నష్ట పోయేది సామాన్య కుటుంబీకులే. విద్యార్థులు ఈ కోడిపందెములు సూస్తూకి వస్తారు. ఈ కోడిపందెములు వలన విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తు పాడుచేసు కొంటున్నారు. ఈ జూదం అరికట్టే నాదుడేలేరా?

జి.పి.హార్, శృంగవృక్షం.

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

19 వ సర్గ

అస్త్రైర్వా గదయావాపి బాహుభ్యాపి వారణాశిరే
అభ్యస్తయేనవా రామః తేనైవ యుధివర్తతామ్ 16

అస్త్రములతోనా? గదతోనా? బాహువులతోనా? ఏతు దేనితో అభ్యసనమో యుద్ధం; దానితోనే కానీ. ఏద్రైనావరే నేను సిద్ధం.

మకరాక్ష వచశ్శ్రుత్వా రామో దశరథాత్మజః
అబ్రవీత్ప్రహసన్ వాక్యం ఉత్తరోత్తర వాదినమ్ 17

మకరాక్షుని మాటలు విన్నాడు రాముడు. నోటికి వచ్చినట్టు ఏమేమో వాగుతూన్న వాడికి నవ్వుతూ జవాబిచ్చాడు.

వృథాపౌగడ్డ ;

కిత్థపేక్షిం వృథారక్షో బహూన్య సదృశానితే
నిరణే కర్తుమేతేజేతుం వినా యుద్ధేన వాగ్బలాత్ 18

ఒరే రాక్షసుడా! అవినేశాను ఇవిచేశాను. నేనే చేస్తాను నాకు సాటిలేదు మేటిలేదు నాకన్నా అని ఊరక ఎందుకుపొగడ్త! యుద్ధములో యుద్ధము కాదని వాగ్యుద్ధముతో జయించడమనేది జరిగే పనికాదురా.

చతుర్దశ సహస్రాణి రక్షసాం త్వత్ప్రియాదయః
త్రిశిరాదూషణశ్చాపి దండకే నిహతా మయా 19

పద్నాలుగువేలమంది రాక్షసులు మీ తండ్రి చదువు త్రిశిరుడు దూషణుడు అనే ముగ్గురు రాక్షస కూరులున్నూ దండకారణ్యములో నాచేతిలో దారుణంగా చచ్చి పూరకున్నారు.

[ప్రవేశం]

దినఫలం

7-8-1984 మంగళవారం శక. సం. 1906 శ్రావణం. 16

* మేషం : విమిషనిమిషానికి ఏదోమార్పులొస్తాయి. వ్యాపారంలో సుగుణమే కనిపిస్తుంది. లావాదేవీలలో బాగా అనుకూలత కనిపించనున్నది.

* వృషభం : శ్రద్ధతో కార్యనిర్వహణం చేయగలుగుతారు. వైజ్ఞానిక రంగానుభవం ధనలబ్ధికి కారకం. రాజకీయంగా అనుకూలత చేకూరుతుంది.

* మిథునం : వ్యవహారరీత్యా బాగుండే దినం. వ్యాపారంకూడా సలక్షణంగా జరుగుతుంది. రాజకీయవాదులకు పదవకాశాలు పంచించే దినం.

* కర్కాటకం : మాటకు విలువ పెరుగుతుంది. కళారంగాన చేయి తిరిగిన వారికి 'దూరదర్శిని' ఆకాశవాణి సంస్థలందు అవకాశాలు ఉంటాయి.

* సింహం : ధనదాయమున్నది. 'శని' గ్రహప్రభావం ఇటీవల మీ మీద పూర్తంగాఉన్నది. గృహవసతికి మాంది ప్రసావన జరుగుతుంది. ఆరోగ్యలోపం లేదు.

* కన్య : అవసరాలకు ద్రవ్యం సమకూరి మిత్రులో యింటికి రానున్నారు. మీ సంతానం అతు, వారికివృత్తి కల్పించుటకు యింకా శ్రమించాలి.

* తుల : వృత్తియందు పెంపు. కార్యానుకూలం, కష్టాలు గట్టెక్కగలవను నమ్మకం. సహాయకారులైన మిత్రుల కలయికకు అనుకూల వారం.

* వృశ్చికం : కళారంగాన, పత్రికాప్రకటన మూలాన, పత్రికకు రచనలు పంపు విధానాన మీకు అనుకూలత ధనరాబడి పెరిగే అవకాశమున్నది.

* ధనుస్సు : సంతృప్తిగా వ్యాపారంగాన ఒకానొక కార్యం నెరవేరనున్నది. ఇతరులకు ఇవ్వవలసిన ధనవిషయంలో బాగా జాగ్రత్తతీసి ఏర్పరుతుంది.

* మకరం : సజ్జనసాంగత్యం, ధనవంతుల ఆదరణ. రాజకీయవాదుల నుండి సహాయం ఎతత్తులు లభించగలవు.

* కుంభం : ప్రత్యర్థులతో పోరాటం. చేజిక్కిన అవకాశాలు పోగొట్టుకొనుట. ఇరుగు పొరుగులో తగాదాలు, పనిస్తిమితంలో పించటం యిత్యాది ఫలితాలుంటాయి.

* మీనం : జాగ్రత్తగా ప్రయాణించాలి. కొందరకు హడావుడి పనులుంటాయి. రోడ్డుప్రమాదం సూచితం. ప్రయాణం తప్పనిసరి అయితే తప్ప ఆపివేయుట శ్రేష్ఠం

విద్వాన్ కోటనిత్యరింగయ్యశాస్త్రి

పంజాబ్‌లో సైనికి చర్యను స్వాతంత్ర్య యోధుల మద్దతు

విజయవాడ ఆగస్టు 6 : పంజాబ్‌లో సైనిక చర్యకు అక్కడ జరిగిన స్వాతంత్ర్యయోధుల సమావేశం సంపూర్ణ ప్రకటనూ, అక్కడి విచ్ఛిన్నకర శక్తులను అరికట్టేందుకు తగిన కట్టుదిట్ట సైన్య చర్యలు తీసుకోవలసిందిగా ప్రధానమంత్రి శ్రీమతి గాంధిని కోరింది.

కృష్ణా జిల్లా కాంగ్రెస్ స్వాతంత్ర్యయోధుల సంఘం, నగర కమిటీల సంయుక్త సమావేశం శ్రీమతి రావూరి వనమేరమ్మ అధ్యక్షతన జరిగింది. శ్రీ జయప్ప వీరరాఘవరావు రాష్ట్ర కన్వీనర్ డా. పి. తిరుమలరావు సమావేశం చాలా. శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు స్వాగతం పలికారు. శ్రీ పోతిన వెంకన్న దివ్య వాదాలు చెప్పారు. సర్వశ్రీ టి. యస్. రఘుపతి, కె. భుజంగ బాబురావు, పట్రిపెంకటేశ్వరరెడ్డి, దుగ్గిరాల ఆంజనేయులు, యస్. ఎస్. పి. యస్. వి. రంగనాథ ఆచార్యులు అప్పిశెట్టి జోసెఫ్ ప్రభృతులు ప్రసంగించారు.

జమ్మూ కాశ్మీర్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వానికి విద్రోహం ప్రకటించింది.

కేంద్ర పథకం క్రింద ఇస్తున్న పెన్షనును రు. 300ల నుంచి రు.500లకు పెంచాలని, అదే విధంగా వితంతువులకు కూడా ఇవ్వాలని భారత దేశపు పాస్‌లను విడుదల చేయాలని, ఆరు మాసాల పరిమితిని విడాదికి పెంచాలని మహా సేవం కేంద్రాన్ని కోరింది.

రాష్ట్ర పెన్షనర్లకు కేంద్రంలో సమానంగా పెన్షను ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు మంజూరు చేసి కాలనీల నిర్మాణాన్ని చేపట్టాలని, ఇతర రాష్ట్రాలలో మాదిరిగా కేంద్ర పెన్షనర్లకు మాదా రాష్ట్ర పెన్షను ఇవ్వాలని, జాతీయం చేయబడిన బస్సులో స్వాతంత్ర్యయోధులకు, వారి కుటుంబ సభ్యులకు జీవితాంతపు ఉచిత పాస్‌లు ఇవ్వాలని వారి పిల్లలకు స్కాలర్‌షిప్‌లు పునఃకాలం ఎలవరు పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

విజయవాడలో రాష్ట్ర సదస్సు త్వరలో జరపాలని నిర్ణయించారు. శ్రీ జాయప్ప వీరరాఘవరావు అధ్యక్షుడిగా ఏర్పడ్డారు.

అనురాగమూ అనుమానమూ

సైకో సీరియల్ — ఉమర్ మోహన్

54 "మంజు ఇంట్లో వుండి పోయింట వదినా.... ఏడుస్తుందేమో, నేను వెళ్ళాలి" అంది వీణ.

"పర్వాలేదు కంది పోదులే.... పోనీ మంజును తీసుకు వచ్చే ఏర్పాటు చేస్తాను.... అయినా నీవుట్టింట్లో నువు ఎడక పోతే కొత్తవాడు అవర్ణ ఏలావుంటారు.... అవర్ణ మర్యాద అంతా నువ్వే చూసుకో నేను వంటింట్లో అత్తగారికి సాయం చేస్తాను." లేచింది కళాజీ.... రమేష్‌ను పిలిచి "మంజు" విడిస్తే వెంటనే ఆయాను తీసుకు రమ్మని ఫోన్ చేయించింది

వీణ మనిల్‌ను దగ్గరకు పిలిచింది. ఇద్దరూ వరుగెత్తుకొంటూ వచ్చారు. అవర్ణను చూసి మొహమాటంగా దూరంగా నిలబడిపోయారు. ఇద్దర్నీ చూసి అవర్ణ ఆశ్చర్యపోయింది. లావుగా, అందంగా, ఒకే రూపుతో ఉన్నారు. వారోజు పోలికలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

"వీణా.... ఇందులో అనిల్ ఎవరు... సునిల్ ఎవరు?" అంది అవర్ణ. ఇద్దరినీ ఒకే డ్రెస్, బూట్లు, క్రాపులు, వీణ చెప్పింది. దగ్గరకు పిలిచి "అంటీకి నమస్తే చెప్పండి" అంది.

ఇద్దరూ నమస్కారం చేశారు.

"బాబూ.... మా ఇంటికి వస్తావా...." అంది సునిల్‌వైపు చూసి అవర్ణ.

"ఊహూ! మా అత్త ఇంటికి తీసుకెళ్తేనే వస్తాను" అన్నాడు సునిల్. అనిల్‌కు ఉక్రోషంగావుంది. అంతా సునిల్‌నే అడుగుతున్నారు. సునిల్‌నే ఎక్కడికో పంపుతారట. తనను ఎవరూ ఎక్కడికీ రమ్మని అడగడం లేదు. దూరంగా తిక్కమొహంతో నిలబడిపోయాడు.

వీణ గ్రహించి అనిల్‌ను పిలిచింది.

"అనిల్ బాబూ.... మా ఇంటికి నువ్వురావాలి.... సునిల్ అ "ఆంటీ" ఇంటికి వెళ్తాడు. మరి వస్తావా" అంది అనిల్ కోపం పటాపంచలయింది.

"మరి మంజులను చూపిస్తావా?"

"అలాగే... తప్పకుండా.... రెప్పు వెళ్దాం" ఒడిలో కూర్చో బెట్టుకొంది వీణ.

"ఏం కాదు.... మంజుల నాకు కావాలి" సునిల్ రోషంగా దగర కొచ్చాడు.

"ఏం కాదు మంజులను నేను పెళ్లిచేసు కొంటానని అంది అమ్మ" అన్నాడు అనిల్.

"వాళ్ళ తగువుకు వీణ, అవర్ణ పక్కున నవ్వారు.

అవర్ణ సునిల్‌ను దనువుగా దగ్గరకు పిలిచింది. బెదురుగా వచ్చి ప్రక్కన కూర్చున్నాడు.

"బాబూ! నువ్వు విమానం ఎప్పుడైనా చూశావా?" అడిగింది.

"ఓ.... ఆకాశంలో జె జె జె.... పని ఎగురుతుంది అదేగా .... నేనూ అన్నయ్యా చూశాం."

"మరి.... ఆ విమానం ఎక్కుతావా? నువ్వు ఎక్కుతానంటే అందులో మా ఇంటికి తీసుకెళ్తాను. కొన్నాళ్లుండి వద్దువుగాని.... ఎం? వస్తావా? అవర్ణ సునిల్ బుగ్గలు నిమురుతూ అడిగింది.

"ఓ.... నేనూ.... అన్నయ్యా వస్తాం" అన్నాడు అనిల్‌వైపు చూస్తూ. అనిల్ కూడా సంబర పడ్డాడు సునిల్ తనతో రమ్మన్నందుకు .... వారిద్దరి అనుబంధం చూసి వీణ హృదయం బాధగా మూలిగింది.

[illegible] వెళ్తామనీ లేచి బయటకు వస్తున్నారు.... [illegible] చూడు.

"మీకు త్వరితికి ఉన్నదే ఏర్పాట్లు జరుగు తున్నాయి.... వెళ్ళడానికి లేదు.... మీరు మళ్ళీ వస్తారా?" అన్నాడు.

"అబ్బే ఎందుకండీ శ్రమ.... లే, అవర్ణా, వెళ్దాం" అన్నాడు మధు.

"వాళ్ళు వెళ్ళవలసేటట్టు లేరు .... భోజనం చేసే వెళ్దాం .... పాపం ఈ ఒక్కరోజూ సునిల్‌తో కలిసి వాళ్ళు భోజనం చెయ్యాలని సరదా పడుతున్నారు" అంది అవర్ణ బాధగా.

ఆ మాటకు మధు శైలీష్ జవాబు చెప్పలేక పోయాడు.

* * * *

భోజనాలు సరదాగా ముగిశాయి. అనిల్, సునిల్ ఒక దగ్గర కూర్చొని దెబ్బలాడు కుంటూ అన్నం తింటుంటే మాధవ్ కరువుతీరా చూశాడు మళ్ళీ వాళ్ళుఅలా తినే అదృష్టంలేదు. సరోజపుంటే సంతోషించేదో బాధపడేదో తెలియదు సరోజ తనకు తెలియకుండా దూరం చేసుకున్నాడు. ఇప్పుడు సునిల్‌ను తెలిసే దూరం చేసుకుంటున్నాడు. విధి ఎందుకిలా తనపట్ల క్రూరంగా ప్రవర్తిస్తోందో "మాధవ్ అలోచిస్తూనే భోజనం చేస్తున్నాడు. ఇక వెళ్ళే సమయం ఆసన్నమయింది. కళ్యాణి సునిల్ సూట్ కేస్‌ను అవర్ణకు ఇచ్చింది. మాధవ్ బాధ చూస్తుంటే కళ్యాణి తను తప్పు చేసినట్టు భావించు కొంది. తన బలవంతం వల్లనే ఒప్పుకున్నారు. తనమీద కోపం లేదు క్రిదా" అనుకొంది.

మాధవ్ సునిల్‌ను ఒళ్ళోకి తీసుకున్నాడు. "బాబూ! విమానం ఎక్కుతావన్నావట, అదిగో ఆ మమ్మి ఇప్పుడే తీసుకెళ్తారట వెళ్తావా?" అన్నాడు.

"మరి అన్నయ్యా?" అన్నాడు.

"అన్నయ్య ఇప్పుడు కాదు .... చాలా రోజుల తరవాత వెళ్తాడు, విమానంలో ... నువ్వు ఇప్పుడే వెళ్ళాలి"

అనిల్ ఏడవ ప్రారంభించాడు.

(ఇంకావుంది)

'కార్‌సేవ' కొనసాగిస్తున్న సంస్థ

ఎవరీ నిహంగులు?

(గత సంచిక తరువాయి)

2

ఏది ఏమైనా చరిత్రకారులు మాత్రం ఈ నిహంగుల ఆదికాలాన్ని ఇంత వరకు నిర్ధారించలేక పోయారు. అసలు నిజమేమిటో ఇంతవరకు వెలుగులోకి రాలేదు. అయితే నిహంగులంతా తాము గురుగోవిందసింగ్ పర్యవేక్షణలో పరిణతి చెందామని చెప్పు కుంటారు.

'సిక్కుల్ని ఎల్లప్పుడు యుద్ధానికి సన్నద్ధులై వుండేలా చేయటం, మార్గం తప్పిన హిందూ సన్యాసిని మెరుగుపరచి తెంటిసి నమవ్వడం పరచటమే విధిగావిల్ప ఉంది. నిహంగుల వ్యవస్థ' అని అంటాడు ప్రముఖ చరిత్రకారుడు కనింగ్‌హామ్.

గురువు మీద అవ్యాజమైన ప్రేమ భక్తి భావాలు వుండటం వలన నిహంగులు సిక్కుజాతి లోనే అందరికన్నా బలిష్ఠమైన సైనికులుగా, గురువు సిద్ధాంతాన్ని గ్రుడ్డిగా నమ్మే అంధానుయాయులుగా పేరు పొందారు.

గురుగోవిందసింగ్ అవంతరం మొగలులు పంజాబ్‌లో క్రమబద్ధంగా సిక్కుల్ని వాళనం చేసే ఒక అందోళన లేవదీశారు. దాంతో సిక్కులంతా జట్లు జట్లుగా విడి పోయి ఎక్కడెక్కడో ఆడవుల్లో అలదాడు కున్నారు. అయితే ఢిల్లీలో మొగలు చక్రవర్తులు బలహీన పడుతున్న సమయం చూసి నిహంగు సిక్కులు ఏకక్రమపటం ప్రారంభించారు. 'సిక్కు మిసల్' లకాలంలో నిహంగుసిక్కుల రాజకీయ, సామాజిక స్థితి చాలా శక్తివంతమైనదయింది. ఎప్పుడయినా 'మిసల్'ల నడమ ఘర్షణలు జరిగి సంకట పరిస్థితి ఏర్పడితే అప్పుడు 'నిహంగులు' వారిని అమృతసర్‌లోని 'అకల్‌తక్త్' ఒద్దకు పిలిపిస్తారు, 'మిసల్' నాయకుల నడుమ వున్న ఘర్షణలనీ, మనస్పర్థలనీ మటుమాయం చేసే ప్రయత్నంలో మునిగిపోతారు. 'గురు గ్రంథసాహిబ్' సమక్షంలో వారి నాయకుల చేత జట్టు రక్షణకు బద్ధుడనై వుంటా మనే ప్రమాణాన్ని చేయిస్తారు. ఈవిధంగా 18వ శతాబ్దం మధ్యలో నిహంగుల పాత్ర చాలా నిర్మాణాత్మకంగా వుండింది.

మహారాజా రణజీత్‌సింగ్ నిహంగులు చూపే శౌర్య సాహసాలకు ముగ్ధుడై ప్రశంసించే వాడు. నిహంగుల వర్యటనలకీ, గుడారాలకీ, గురుద్వారాలకీ రణజీత్‌సింగ్ లక్షల రూపాయల విలువచేసే జాగీరులను దానంగా ఇచ్చాడు. ఆయన సైన్యంలో ధైర్య సాహసాలని ప్రదర్శించే వారంతా నిహంగు సిక్కులే! వారి ధైర్య సాహసాలే రణజీత్‌సింగ్ అనేక విజయాల్ని సంపాదించి పెట్టాయి.

అకాలీ ఫూలాసింగ్ (నిహంగ్) రణజీత్ సింగ్ సైన్యంలో వున్న గొప్ప యోధుడు. అతడు నిర్భయుడైన 'అర్మత్' కూడ. సిక్కు సాంప్రదాయ పరిరక్షణకు ప్రాణా లిచ్చేందుకు కూడ అతడు సిద్ధంగా వుండే వాడు.

ఒకసారి మహారాజా రణజీత్‌సింగ్ ధర్మనిర్ణయం చేసేసమయంలో ఏదో చిన్న తప్పు చేశాడు. 'అకల్‌తక్త్' సభలో రాజా రణజీత్‌సింగ్‌కు కొరడా దెబ్బలు కొట్టమని ఫూలాసింగ్ తీర్పు ఇచ్చాడు. సన్నివేశ పూర్వకంగా ఆ తీర్పుకి తల వంచాడు రణ జీత్‌సింగ్.

నిహంగులు శస్త్రధారులై గుర్రాలపై జట్టు జట్టుగా వెళ్లే సమయంలో ఆ గురువుగారి వైభవం చూడవలసిందే! ఆకాశాన్నంటే బల్లెములు—బరిసెలు, వాడియైన చురికలు, చేతుల్లో తళతళ మెరిస్తే పగ్గ ఖడ్గాలని ధరించి వెళ్లేనిహంగు లని చూస్తే కళ్ళు వో విధమైన అనుభూతికి లోనవుతాయి. దిక్కులు పిక్కటిల్లే వినా దాలు ఇస్తూ, దుమ్ము లేవుకుంటూ బైలు దేరే నిహంగుల అంగబలం వివిధ రకా లయిన ప్రదర్శనలిస్తూ మమ్ముందుకుసాగి పోతూ వుంటుంది. సముద్రపు అలలవీరి వేగాన్ని తలపుకు తెస్తాయి. ఏ శక్తి కూడ వీరిని ఆపలేదు. అనిపిస్తుంది.

ఇప్పటికి కూడా హోలీ సందర్భంగా నిహంగులు శస్త్రధారులై, గుర్రాలపై స్వారీ చేస్తూ ఆనందపూర్‌లోని సట్లజ్ నదీ తీరాన గుమిగూడుతారు. దంభ్యానా లతో, షహనాయీ స్వరాలతో, బాజా నాదాలతో ఆనందపూర్ కొండలు ప్రతిధ్వని స్తాయి. గుర్రాలపై స్వారీ చేస్తూ, శస్త్ర ధారులైన నిహంగులు చేతుల్లో వెరిసే నగ్న ఖడ్గాల కహకహలు, బల్లెల—బరిసెల కోట్లాటలు, మల్లయుద్ధాలు, 'సత్శ్రీ అకాల్' నినాదాలతో ఆ ప్రాంతమంతా ఆనంద తాండవ శోభని కలిగి వుంటుంది.

నిహంగులు ఆనందపూర్‌లో హోలీ, అమృతసర్‌లో దీపావళి, చమ్‌కౌర్‌సాహిబ్‌లో దసరా, దమ్‌దమా సాహిబ్‌లో వైశాఖిమేలా జరుపు కుంటారు.

నిహంగుల భాష

నిహంగులది వోక ప్రత్యేకమైన భాష 'నిహంగో కే బోలే' అని దాన్ని పిలుస్తారు. సాధారణంగా వీరి భాష అంతా పుంలింగ రూపంలోనే కొనసాగుతుంటుంది. మొగలు చక్రవర్తుల కాలంలో సిక్కులు అడవుల్లో వున్నప్పుడు నవాబ్ కపూర్ సింగ్ ద్వారా ఈభాషబ గా ప్రచారంలోకి వచ్చింది. నిహంగులు అక్కడ ఇరవై అయిదు వేల మంది సైనికులని ఒక్క సిక్కుతో సమానమని పోల్చుతారు.

గాడిదను 'గాణాదారు' (సబ్‌ఇన్‌స్పెక్టర్) అనీ, కోడిపుంజుని 'కాజీ' అనీ, కుక్కని 'కుతుబుద్దీన్' అనీ, పిల్లిని 'మలికా' (మహారాణి) అని వారి భాషలో సరసంగా పిలుచు కుంటారు. నెయ్యి లేని అన్నానికి 'తర్‌పులన్' అనీ, పాలుని సముద్రమనీ, శేనగలని 'బాదాము' అనీ, పసుపుని 'కేసర్' అనీ, అవిటి వాడిని 'లాల్‌బాహా' (లక్ష బాహువులు) అనీ, గుడ్డి వాడిని 'తూర్మా' అని పిలుస్తారు. ఆఖర్న నిద్రిస్తే కూడ 'ధర్మరాజు వృత్తిలో' అని పిలుస్తారు.

ఈనాడు భారత దేశంలో నిహంగ సిక్కులని రెండు వర్గాలు వున్నాయి. దీన్ని, 'యియానబే కరోడీ శిరోమణి వండ్‌అకాలీ బుడ్డాదల్ పాంచ్‌వాతక్త్' అని పిలుస్తారు. వీరి కేంద్ర స్థానం 'దమ్‌దమాసాహిబ్' రెండవ వర్గం 'తరుణదల్' పేరుతో పిలువ బడుతోంది. దళనాయకుడిని 'జత్థేదార్' అని పిలుస్తారు. సేవాభావంతో, దయా భావంతో మోహవిరక్తి గల వాడినీ, దేశం కోసం, ధర్మంకోసం ప్రాణాల్ని త్యాగం చేసేందుకు, సిద్ధపడిన వాడే 'జత్థేదార్' పదవికి అర్హుడు అంటారు నిహంగులు. జత్థేదార్ బాబా సంతాసింగ్ 'బుడ్డాదల్'కు, జతేదార్ బాబా బిష్ణుసింగ్, 'తరుణదల్'కు నాయకులు.

నిహంగుల్లో సభ్యుడుగా చేరిన వ్యక్తి గుర్తింపు పొందిన తర్వాత 'గురుగ్రంథ సాహిబ్' సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసిన పిదప అతనికి మూలన నామకరణం జరుగుతుంది. ఆ వ్యక్తికి 'అమృతం' తయారు చేసి త్రాగిస్తారు. ఆపైన దశ దినమానపారం అతను రాత్రి పగలు నిత్య కార్యక్రమాల్లో మునిగి పోతాడు. అతనికి 'గురు వాణి' పఠనం అభ్యాసం చేయిస్తారు. అటు తర్వాత అతనికి శస్త్రాలని ధరించేందుకు ప్రత్యేక దుస్తులు తొడిగేందుకు అనుమతి ఇస్తారు. అన్ని రకాల శస్త్ర ప్రయోగాల్లో అతడ్ని ఆరితేరిన వాడిగా తీర్చి దిద్దుతారు.

ధ్వంసం గావించడంలో నిహంగులకు విశ్వాసం లేదు. ఎల్లవేళలా సామాజిక శ్రేయస్సును కోరుతూ తాము రక్షకులుగా వుండాలని కోరుకుంటారు. మొగలు చక్ర వర్తుల కాలంలో కష్టాల పాలవుతున్న ప్రజలు తమ వూరికి నిహంగులు రాగానే ఆనందంతో —

'ఆయేహై నిహంగ్,
బూలో ఫూల్‌దేవుంగ్'

అనేవారు. అంటే 'నిహంగు సిక్కులొచ్చారు, ఇప్పుడు మనకెలాటి ప్రమాదం లేదు నిస్సంకోచంగా తెరవండి వాకిళ్ళని' అని అర్థము.

నిహంగులు గొప్ప చరిత్ర గలవారు. 'అమృత ధారీ' సిక్కులుగా, 'భజన—కీర్తన' చేసేవాళ్ళుగా, 'జతి—పతి' (యతి—సాధ్వి)గా నిహంగులు పేరు పొందారు. దేశంకోసం, ధర్మంకోసం నిహంగులు ప్రాణాలు అర్పించేందుకు ఎల్లప్పుడు సిద్ధంగానే వుంటారు.

[అయిపోయింది]

—"విద్యార్థిణ్య"

విజయనగరం జిల్లాలోని చీపురిపల్లిలో ఇటీవల అగ్నిమాపకకేంద్రానికి శాసనసభ్యులు శ్రీ గద్దె బాబూరావు శంకుస్థాపన చేసినప్పటి దృశ్యం. జిల్లా కలెక్టర్ శ్రీ వి. శర్మారావును, శాసన సభ్యురాలు శ్రీమతి త్రిపురనేని వెంకటరత్నంను కూడ చిత్రంలో చూడవచ్చు.

అత్తిలి దర్జీ పనివారి సంఘ వార్షికోత్సవం

అత్తిలి, ఆగస్టు 6: స్థానిక దర్జీ పని వారల సంఘ వార్షికోత్సవం శ్రీ కొల్లి రత్నారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా శ్రీ పెమ్మరాజు బాపిరాజు పాల్గొన్నారు. పి.వి. హనుమంతరావు అబ్బాయి మాట్లాడారు. దుర్గారావు వందన సమర్పణ గావించారు.

మాజీ కార్యవర్గానికి వీర వెంకట సత్యనారాయణ ఎమ్మార్వో అధ్యక్షుడుగాను కార్యదర్శిగా మజ్జన సాంబమూర్తి, ఉపాధ్యక్షులుగా కాపారి దుర్గారావు కోశాధికారి తులా అంజనేయులు ఎన్నికైనట్లూరు.

కుట్టుమిషను ఇతర సామాగ్రి కొరకు సబ్సిడీపై బ్యాంకు బుణా లివ్వాలని ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పలువురు పైలరులు కోరారు.

ఆర్యవైశ్య యువజన సంఘం

అత్తిలి, ఆగస్టు 6: అత్తిలి పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘ ద్వితీయ వార్షికోత్సవం ఇటీవల జరిగింది.

మాజీ కార్యవర్గ అధ్యక్షులుగా దేవత అప్పారావు, ఉపాధ్యక్షులుగా అనంతుల్లి సుబ్బారావు, కార్యదర్శి నమోదు కార్యదర్శులుగా చిన్నం లక్ష్మణరావు, పండి రామసుబ్బారావు, కోశాధికారిగా చకా. గోపాలకృష్ణల్ని ఎన్నికైనట్లూరు. (క)

'శ్రమజీవుల ఆలాపనే జానపద గేయరూపం'

కాకినాడ, ఆగస్టు 6: మనమలోని అనేక మంచి లయబద్ధమైన రూపంలో బయటికి వచ్చేదే పాట. అది పద్యంకంటె కూడ అతి ప్రాచీన మైనదని, స్థానిక ఎం. ఎస్. ఎస్. కాలేజీ డిగ్రీకళాశాల తెలుగులెక్చరర్ శ్రీ అడ్డేపల్లి రామమోహన్‌రావు అన్నారు.

ఆయన రోటరాక్ క్లబ్‌లో సలహరుగల సాహిత్యంలో పాటకువున్న ప్రాముఖ్యం అనే అంశంపై ప్రసంగిస్తూ తమ కష్టాన్ని మర్చిపోయేందుకు పని సమయంలో శ్రమ జీవులమంచి పాటపుట్టిందని, అదే జానపద గేయమని అన్నారు.

ఆధునిక సాహిత్యంలో పాట శ్రీ గురజాడ అప్పారావు గారి "ముత్యాలు సరాలు"తో ప్రారంభం అయిందని, అదేఉత్తమసాహిత్యం అయిందని శ్రీ రామమోహన్ రావు అన్నారు.

రోటరాక్ట్ క్లబ్ అధ్యక్షులు శ్రీ వాకలూర్యం ఈసమావేశానికి అధ్యక్షత వహించారు.

ప్రారంభంలో క్లబ్ కార్యదర్శి శ్రీ దంగేటి మాకాజీ స్వాగతం పలికారు. చివరలో శ్రీ ఏ. సత్యరావ్ వందన సమర్పణ చేశారు. (క)

'మధ్యాహ్న భోజనపథక పర్యవేక్షక సంఘం'

నిడదవోలు, ఆగస్టు 6: స్థానిక పురపాలక సంఘ సాధారణసమావేశం అధ్యక్షులు శ్రీ చిన్నం వెంకన్న అధ్యక్షతను జరిగింది.

మధ్యాహ్న భోజనపథకం పర్యవేక్షించుటకు నలుగురు సభ్యులతో సంఘాన్నివినియమించారు.

సుబ్బరాజు పేట బాల భవనంలో ప్రభుత్వ గ్రాంటు యిచ్చే పద్ధతిలో యిరువురుపనిచేసే ఉపాధ్యాయులతో పాటశాల నడుపుటకు తీర్మానించారు. గత ఏడేండ్లు మండి యీ జూన్‌వరకు 7 మాసాల వేతన్లు మంజూరు చేయుటకు తీవ్ర విమర్శలు చేశారు. ప్రతివెలా మీటింగు జరుగుతుండగా, 7 మాసాలని ఒకే పర్యాయం ప్రవేశపెట్టుటలో అవుచిత్యాన్ని ప్రశ్నించారు.

పురపాలక యాజమాన్యంలోని 2 వున్నత పాటశాలల ప్రగతిని సమీక్షించారు. అందు పనిచేయు ఉపాధ్యాయులు పట్టణంలోనే వుండాలని నియమం విధించారు.

8, 9 వార్డులలో నున్న చెర్వుపూడ్చివేతకు దక్షత మార్కెటు తరలించుటకు వీలుగా కామన్ గుడ్ ఫండు నుండి 2 లక్షలు అప్పు యివ్వ వలసిందిగా తీర్మానించారు. (క)

తరాల అంతరం

(నవల: కోవెలమూడి. ప్రచురణ: ఎం. శేషాచలం అండు కో. పేజీలు: 160. వెల: మూడున్నర రూపాయలు. ప్రాప్తిస్థానం: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్— 500003)

సుందరయ్య అనే స్వాతంత్ర్య సమర యోధుడూ, మాజీ మంత్రీ అయిన పెద్ద మనిషి కొడుకులూ ప్రస్తుతం పార్టీల మారుస్తూ, అవినీతితో ధనం సంపాదిస్తూ వున్న రాజకీయవాదులూ — సుబ్బయ్య, సాంబయ్య, చలమయ్యలు.

సాంబయ్య కొడుకు రవి, కూతురు మాధురి, భార్య కమల. రవి బి. ఇ. చదివి జూనియర్ ఇంజనీర్‌గా పని చేస్తూ డిపార్టుమెంటులో వున్న అవినీతిని ఎదిరించటానికి బాధ పడ్తూ వుంటాడు. తండ్రుల నేరిన, సుందరయ్య ప్రోత్సాహంతో, ఎలిమెంటరీ స్కూలు మేష్టరు దాసు యొక్క కూతురయిన అందాల రాణి హిమబిందుని పెళ్లి చేసుకుని, పేరింటి కాపురం పెడతాడు రవి.

మాధురి— వయసు ఆకర్షణలో పడి— అనిల్ అన్న కాలేజీ కుర్రాడితో మూడు లవ్ లెటర్సు రాసి, తల్లి చేంపతెబ్బలూ, జడ లాగుళ్లూ పెట్టగా బుద్ధి తెచ్చు కుంటుంది. ఈలోగా రవి అనిల్‌తో పరిచయం పెంచు కుని, స్నేహం కుదిరిన కుర్రాణ్ని దారికితెచ్చి, అనిల్ పద్దెమిదున్న మాధురి రాసిన పుత్తరా లని తిరిగి తెస్తాడు, భార్య సహకారంతో!

రాజకీయాల్లో అవినీతికి దానులయిన తండ్రుంకి, తెల్కర్లిస్తూ, చివరికి సుబ్బయ్య కొడుకు సత్యరాజని కూడా బుద్ధిమంతుడిగా మార్చి, అను పుద్యోగానికి రాజీనామా ఇచ్చి, ఎయిర్‌కూలర్ ఇండస్ట్రీ పెట్టి— రవి.

న్యాయంగా, అవినీతి బాహ్యంగా జీవించా లనీ, వ్యక్తిత్వానికి స్వేచ్ఛ, మానసిక స్వేచ్ఛ, భావమునకు స్వేచ్ఛ వుండాలన్న తన కాంక్షను ప్రకటిస్తాడు. అప్పుడు రచయితితో పాటు అందరూ ఆనందించగా, తాత సుందరయ్యకి, బంగారుపూలతో కనకాభిషేకం చేస్తానని రవి అనగా రచన సమాప్త మవుతుంది. కొంత బ్లాక్‌డెయిలింగూ,— ఒక బాలా, కాసిని రాజయాలూ, కొంత యువతీ యువకుల ప్రేమా, ఇంత డిపార్టుమెంటుల్లోని అవినీతి, కాలేజీలో స్నేహితుల గొడవలూ, అతి సులువుగా డబ్బు సంపాదించగల ఇండస్ట్రీలూ — వీటిని కలిపి, ఆటూ ఇటూ చేసి, త్వరత్వరగా పడ్డించిన అరువిశరవమయిన వంటకం ఈ పుస్తకం! చదివి ఆస్వాదించి ఆనందించగల ఏ ఒక్కగుణమూ ఈ రచనలో లేదు. కథనం లూజు లూజు. ఉత్కంఠ ఎక్కడా లేదు.

కృతకమయిన కథా, అసహజ మయిన సంఘటనల కూర్పూ, అసంగత మయిన భాషా, అడ్డూఅదుపు మయిన వస్తువు గలిగిన ఈ రచన — పేరులోనే అటూ ఇటూ గాని తనాన్ని పెట్టుకుంది.

ఠర్డు ఠర్డులో పానపడం, భృకుటీకరించి ఆలోచించడం, పాలిటెక్నిక్ పాసవటం, బుద్ధి మాటలు చెప్పటం, మొదలయిన శిఖండి పద ప్రయోగాలు ఈ పుస్తకంలో వున్నాయి.

పుస్తకం నిండా అచ్చు తప్పులూ, ఒక పేరు బదులు మరొక పేరు దొర్లటాలూ వున్నాయి.

—పాలడుగు వెంకటేశ్వరరావు

బ్రహ్మద్వేషము

(బ్రహ్మద్వేషము: చావలి లక్ష్మీ నారాయణ బ్రాహ్మణ నీధి, పెన్నూరు —522124, వెల: రు. 3.00.

భారతదేశంలో అన్ని ప్రాంతాలలోనూ ఈ పుస్తకం రచయిత "బ్రహ్మద్వేషం"గా పిలిచేది కనపడదు. బ్రాహ్మణ కులం పట్ల "ద్వేషం" ఎక్కువగా మహారాష్ట్ర, తమిళనాడు, తెలుగువాడులో సంబంధం కల కొన్ని ఆంధ్ర ప్రాంతాలలో ఎక్కువగా ఉంటోంది. దీనికి కారణాలు ఏమిటో చరిత్రకారులు వివరించి చెప్పవలసిన పదుతున్నారు. సుప్రసిద్ధ మేధావి ప్రొఫెసర్ ఎస్. ఎస్. శ్రీనివాస్ అన్నట్లు బ్రాహ్మణులు రాసిన పుస్తకాలలో వారి "గొప్పతనం" ఎక్కువచేసి చెప్పబడటంలో ఆశ్చర్యం లేదు. కాని ఆ మాట నిజమని నమ్మటమే ఒక వింత. చదువురాని పేద బ్రాహ్మణుడు భారతీయ జానపద సాహిత్యంలో కనిపిస్తూనే ఉంటాడని (ప్రొఫెసర్ హట్టన్ అన్నారు. గౌతమ బుద్ధుడు బ్రాహ్మణ వ్యతిరేకి కాని క్షత్రియుడేనని, అయినకి వంచనములుగా వర్ణించబడే వారంటే అంత సానుభూతి ఉండేదికాదని చెప్పబడుతూ ఉంటుంది. పన కాలంలో బ్రాహ్మణ, క్షత్రియ వర్గాల మధ్య వ్యత్యాసం అంతగా ఉండేది కాదేమో! అయితే బవుద్ధ సమయాలలో బ్రాహ్మణులు ఎందరో ఉండేవారు. రామానుజాచార్యులు, బసవేశ్వరుడు, రాజారామ మోహనరాయ్ బ్రాహ్మణుల కిందనే లెక్క. ఒక సమాజంలోని అధిక సంఖ్యాకులు అల్ప సంఖ్యాకులకి అన్ని రకాల దుర్గుణాలూ అంటగడుతూ ఉంటారని మనశ్శాస్త్ర వేత్తలు వర్ణించబడేవారు అంటారు. "బ్రహ్మద్వేషము" రచయిత అన్నట్లు చాలా పుస్తకాలలో ఉన్న కథలన్నిటికీ వివరణలు ఇస్తే చాలా కాలం పడుతుంది. కాని, ఇప్పటి కాలంలో బ్రాహ్మణులు! గుర్తించబడుతున్నవారు "ద్వేషింప" బడుతున్నారంటే ఆ కథలవల్ల కాదేమో అని పిస్తుంది. పండిత నెహ్రూ, శ్రీమతి ఇందిరా గాంధి శ్రీ మొరార్జి దేశాయులు బ్రాహ్మణులే. (అయితే పూరిదేశాలయం పండితులు శ్రీమతి గాంధి ఒక పార్సీదేవతరుడిని పెళ్లి చేసుకున్నారు కాబట్టి అమె 'జాబు' ఆలయం లోకి రాకూడదు అంటున్నారుట) పాశ్చాత్య దేశాలలో యూదులు ద్వేషింపబడి హింసింపబడినప్పటికీ బాగానే ఉన్నారు. ప్రాంబుడ్ బిస్కెట్లు యూదులే. కార్లక్స్ కూడా క్రియస్తవులుగా మారిన యూదుల కుటుంబానికి చెందినవాడే. అలాగే భారతదేశంలో అందులోనూ ఆంధ్ర ప్రాంతంలోని బ్రాహ్మణులు ఇతరులలో కలిసి పోకుండా వెగ్గకు రాగలరనే అనిపిస్తుంది! శ్రీ పి. వి. నరసింహారావుగారు బ్రాహ్మణులు. కి.శే. రాధాకృష్ణన్, గరిగారులు కూడారు. కేంద్రంలో శ్రీయుతులు వెంకటరామన్, ప్రణబ్ ముఖర్జీ, నారాయణదత్ తివారీ (తమిళ ఇటీవలేమారారు!) జి. పార్థసారథి, బ్రాహ్మణులే. ఆంధ్రప్రదేశులో ఒకప్పుడు రెడ్డి పేరు కలవారే ఎక్కువగా పెద్ద పదవులలో ఉండేవారు. ఇప్పుడు కమ్మకులంవారు అధికంగా ముఖ్యమయిన పదవులలో ఎక్కువగా కనపడు తున్నారు. ద్వేషాలూ, అభిమానాలూ తప్పవు. శ్రీ లక్ష్మీ నారాయణగారి చిన్న పుస్తకం చదివితే కొంత కాలక్షేపం— అంతే! ఇయన "హరిజనుల సమస్య"లని గురించి రాసి ఉంటే బాగా ఉండేది.

— ఒక సమీక్షకుడు

గ్రంథసమీక్ష

రామకృష్ణ గృహవాస్తు గణిత మర్మములు

2,4,5—బాగాలు

కూర్చారి: శ్రీ మల్లెపల్లి రామకృష్ణ వెల: ఒక్కొక్కటి రు. 5, దొరుకుచోటు: ఎం. రామకృష్ణ, అమృతలూరు, 522325

ఇల్లు కట్టడమూ: పెళ్ళిచేసినూడు— అని తెలుగులో ఒక చక్కటి సామెత ఉంది. ఇల్లు కట్టడానికి తొలి చోటు, దాని లక్ష్మణాలూ, పునాది, గోడలు, గదులు పైకప్పు వాటికి కావలసినసామగ్రి. కొలతలూ...శాస్త్ర పద్ధతి ననుసరించి చిత్రరచి గృహ నిర్మాణం చెయ్యాలి. చిరకాలం పుత్రపౌత్ర పారంపర్యంగా ఆ యింట సుఖసంతోషాలతో జీవించాలికదా. దీనికి తగిన సొమ్ము ఉండాలి. ఇల్లు కట్టడం అంటే ఇంత కష్టపడాలి లేకపోతే దానికొక సామెత పుట్టుతుందా ?

గృహ నిర్మాణ పద్ధతిని చెప్తూ వరాహ మిహిరుడు 'బృహత్సంహిత' అనే శాస్త్ర గ్రంథం వ్రాసి వాస్తు విషయంచెప్పాడు. అయితే అది సంస్కృత భాషలో ఉన్నందువల్ల కాలదోష ప్రభావంవల్ల తెరవాళ్లి పోయింది.

శ్రీ రామకృష్ణ కూర్చరిగా వెలువిన యీ గ్రంథ భాగాలు లోపం పోగొట్టుతున్నాయి. యీ భాగాలలో గణితానికి సంబంధించిన విషయం సుస్పష్టంగా తెలుస్తుంది. మిగతా శాస్త్ర విషయం వేరే తెలుసుకోవలసిందే ప్రధాన విషయం గణితమే గనుక ఇవి వాస్తు నిర్మాణంకోసం ప్రయత్నించేవారికి ఉపయోగిస్తాయి. విద్యార్థులకు పాఠ్యగ్రంథాలుగా వేస్తే ముందుందు వారికి భాగా ఉపయోగిస్తుందని నా ఉద్దేశం.

— యామిజాల పద్మనాభస్వామి

కొండాలమ్మ ఆలయంలో చోరీ

అత్తిలి, ఆగస్టు 6: అత్తిలి సమీపంలోని బ్రాహ్మణ చెర్వు శివారులో ఉన్న కొండమ్మ వారి ఆలయంలో ఇటీవల దొంగతనం జరిగినట్లు తెలిసింది.

అమ్మవారి ఆభరణాలు నిత్య పూజాసామగ్రిని అదే గ్రామానికి చెందిన గొబ్బల అదివారాయణ, బోగి వెంకట్రావు దొంగిలించారట. పోలీసులు ఆలయాన్ని చూశారు, పై ఇరువురునీ అదుపులోకి తీసుకున్నట్లు దర్యాప్తు జరుగు తున్నట్లు తెలుస్తోంది.



"సంగీతరం" తొలిపాట రికార్డింగ్ సందర్భంలో సదాశివరావు, శ్రీ పట్నీటిస్ ప్రసాద్, లక్ష్మీచిత్ర కై. పారిక్రిష్ణ, దర్శకులు కృష్ణ, శోభన్‌బాబు, నిర్మాత కై. అపీల్‌బాబు.

బ్రూక్ బాండ్ సూపర్ డస్ట్
"మీ అభిమాన సినీ తారలను గుర్తించండి"
పోటీలో పాల్గొనండి
రూ.2 లక్షలు కన్నా ఎక్కువ, బహుమతుల రూపంలో గెలవండి.
మొదటి బహుమతి: రూ. 25,000 విలువ చేసే బంగారు నెక్లెస్ లేదా నగదు.
840 వారపు బహుమతులు: ప్రతి వారం మీకు అందిన మొదటి 105 చెల్లెళ్లు ప్రవేశమంటే, 100

నగరంలో అప్పుడే నీటికొరత ప్రారంభం : కోత విధిం...

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 6

రాజధాని నగరంలో సాధారణంగా వేసవితో వచ్చే నీటిఎద్దడి ఇప్పుడు వర్షాకాలంలోనే ప్రారంభమైంది. నగరం నీటి సప్లైలో ఉన్నతాధికారులు కోత విధించినట్లు కిళ్వనివీయుగా తెలిసింది.

సుమారు రెండు మహాపట్టణాలకు సమానమైన నగర నీటి సరఫరా చీఫ్ ఇంజనీర్ ఆంధ్ర పత్రికా ప్రతినిధికిచ్చిన ఇంటర్వ్యూలో మహాయత్‌నగర్, ఉస్మాన్ సాగర్‌లలో గల నీరు వచ్చేవరకూ... నగరంలో నీటి సప్లైలో కోత విధించినట్లు తెలిసింది. ఆగస్టు వరకు వరి పోగలదని చెప్పారు. ఇటీవల నగరంలో నెగాత రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు పడ్డాయి. దాంతో నీటి వనరులలో నీటిమట్టం పెరిగి నీటివస్తై మెరుగు కావలసిందిపోయి నగరంలో అధికారులు నీటి సప్లైలో కోత ఎందుకు విధించారో నగరవాసులకు అంతుబట్టడంలేదు.

నీటి సప్లై బాగాఉన్న ప్రాంతాలకు నీటి సప్లైని కొంతమేరకు తగ్గించి నీటి ఎద్దడి ప్రాంతాలకు నీరు సప్లై చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నతాధికారులు కోత విధించినట్లు తెలిసింది అయితే అందువల్ల ఇప్పటికే నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న ప్రాంతాలకు ఈ నీటికోత గోడలమీద రోకటి పోటులా పరిణమించింది. అందుకు ఉదాహరణ చిక్కడపల్లిలోని సూర్యనగర్.

సూర్యనగర్ ప్రాంతం నిరంతరం నీటి ఎద్దడిని ఎదుర్కొంటూనే ఉంది. ఈ విషయాన్ని అనేక సార్లు నీటి సరఫరా ఉన్నతాధికారుల దృష్టికి ఆ ప్రాంతవాసులు తీసుకు వెళ్ళడం జరిగింది. ఇటీవల వర్షాలు తీసుకోవడం వలనేనేమో "తాత్కాలికంగా" నీటి సప్లయి పెరిగి కొనడం గత ఏడాది కాలంగా ఇదుగుతోంది. ఈ ప్రాంతంలో నీటి సప్లయి నిల్లు అధికారుల ప్రద్ధ చూపుతున్నా క్రింది స్థాయి వుద్యోగులు కొంత నిర్లక్ష్యం వైఖరి కారణంగా ఆ ప్రాంత వాసులకు నీటి సమస్య తీరని సమస్యగానే మిగిలిపోయిందని అక్కడి ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

మే నెలకు ముందు సూర్యనగర్‌కు రాత్రి 10 గంటలకు మండి తెల్లవారు జామున 5 గంటల వరకు నీరు సప్లయి జరిగేది. నీటి సరఫరా పరిగా లేదని అక్కడి వారు అధికారులకు విన్నవించుకోగా నీటి సప్లైయి మరో మెయిన్ లైన్‌కు మే నెలలో కలిపారు. ఫలితంగా అప్పటి నుండి తెల్లవారు జామున 4 గంటల నుండి ఉదయం 8-30 వరకు నీరు అమిత వేగంతో బాగా సప్లైయి అయ్యేది.

ఈ సంతృప్తి నగరవాసులకు ఎంతో కాలం మిగలేదు. సూర్యనగర్‌కు ప్రత్యేకంగా నీటి సప్లై కలిపేదుకై అంబేద్కర్ కాలేజి పక్కనుండి ఒక ప్రత్యేక పైపులైన్ నిర్మాణం నెలరోజుల క్రితం ప్రారంభించారు అవని ఇంకా కొనసాగుతూనేఉంది. పాత మెయిన్‌లైన్ నెలంపేట్ కొత్త లైన్ వేస్తున్నారు. కొత్తలైన్ వేసేందుకు గోతులు త్రవ్వేతున్న పని వారు పాతగొట్టాన్ని పగుగొట్టి చడీ చప్పుడుగాకుండా మట్టి కప్పేసి పోయారు.

దానితో తరిగి సూర్యనగర్ వాసులకు నీటికొరత మొదలైంది. మెయిన్ లైన్ వగిలిన విషయాన్ని ఆ ప్రాంతంలో నివాసం ఉన్నతాధికారి దృష్టికి తీసుకు రాగా, ఆయన వెంటనే తన సిబ్బందిని పంపి దానిని బాగు చేయించారు. అయినా, ఇప్పటికీ గతంలో వచ్చే వేగంతో నీరు రాక, పైగా గతంలో వస్తై చేసే కాలం గూడా తగ్గింపబడి, తో ఆ ప్రాంత ప్రజలు పడుతున్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సూర్యనగర్‌లో వందలాది కుటుంబాలు నివసిస్తున్నారు. వీరిలో అధికశాతం పేద వర్గాలకు చెందినవారు. మెయిన్‌రోడ్‌లో ఉన్నది ఒకేఒక్క నల్లా. దానికి సమీపంలోనే ఒక గొట్టపుబావి ఉంది. ఈ గొట్టపుబావివెడిపోయి 15రోజులు పైబడినా దానిని పట్టించుకోనే నాధుడు లేడు. ఉదయం 4 గంటలదాటాక ఎప్పుడో సమయంలో వచ్చేనీటికోసం పబ్లిక్‌పంపు వద్ద రాత్రి 2-3 గంటలమందే జనం పోట్లు పడుతూ కాలక్షేపం చేస్తున్నారు. తగినంత నీరురాక ప్రజలు మర్షణపడుతున్నారు.

నీరు ఏ సమయంలో ఎంత సేపువస్తై అవుతుందో ప్రజలకు తెలియడంలేదు. అందుకు నీటిసరఫరా సిబ్బంది తమఇష్ట ప్రకారం నీరు వదలడం, కట్టివేయడమే కారణం. వనజాగుట్ట ప్రాంతంలో మామూలుగా ఉదయం 6నుండి 8గంటల వరకు జరిగే నీటి సప్లయి గత శనివారం 9 గంటల వరకు ప్రారంభం కాలేదని వనజాగుట్ట కాలనీలోని ఒక ఉన్నతాధికారి ఈ ప్రతినిధికి చెప్పారు.

సూర్యనగర్‌లో గతంలో ఉదయం 4-30 నుండి 8-30 గంటల వరకు వచ్చే నీరు ఇప్పుడు 7 గంటలు కాకుండానే ఆగిపోతోందని ఆ ప్రాంతవాసులు చెప్పారు. శనివారంనాడు కేవలం 20 నిముషాలు మాత్రమే నీటి సప్లయి జరిగింది. దానితో ఆ ప్రాంత ప్రజలు వర్షాంగు పైగా దూరంలో ఉన్న పీవర్ హాస్పిటల్ వద్దకు వెళ్ళి నీరు మోసుకు తెచ్చుకొన్నారని వారు అన్నారు.

ఈ ప్రాంతంలో చెడిపోయిన గొట్టపు బావిని వెంటనే బాగు చేయించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అంతేగాక ఆ ప్రాంతంలో నీటి సరఫరాను మెరుగుపరచాలనీ, మరో రెండు పబ్లిక్‌నల్లాలు ఏర్పరచి కనీసం మరో గొట్టపు బావి అయినా తవ్వితే ఆ ప్రాంతంలో కొంతవరకు నీటి ఎద్దడి తీరగలదని వారు అభిప్రాయపడుతున్నారు.

పేదల సముదాయే తమ ప్రాధాన్య ధ్యేయమని పదే పదే చెప్పుకొనే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పేదలువివసించే ప్రాంతాలలో సమస్యలు పరిష్కరించక పోవడం పట్ల వారు విరాళవిస్వాహాలు చెందుతున్నారు.

మహారాష్ట్ర డాక్టర్ల సమ్మె విరమణ

బొంబాయి, ఆగస్టు 6 :

27 రోజులుగా జరుగుతున్న సమ్మెను మహారాష్ట్ర రెసిడెంట్ డాక్టర్ల సంఘం వారు సోమవారం మధ్యాహ్నం విరమించారు.

ఈ సమ్మె వల్ల అన్ని ప్రభుత్వ మున్సిపల్ ఆస్పత్రులలో నూటనూరు పూర్తిగా స్తంభించి పోయింది. సమ్మె చేస్తున్న రెసిడెంట్ డాక్టర్లు ఆస్పత్రుల వెలవల పోటీ బోర్డు పేషంట్ వార్డులకు తెరవగా, లోపల సీనియర్ డాక్టర్లు వోపరేషన్ థియేటర్లు నడిపారు.

కాపిటేషన్ ఫీజు వసూలు చేసుకునే ప్రాథమికపద్ధతి 3 ప్రయివేట్ వైద్య కళాశాలలు తెరవడానికి ప్రభుత్వం అనుమతిచ్చినందుకు నిరసనగా వీరు సమ్మె ప్రారంభించారు.

అయితే సమ్మె విరమించి సమ్మెకు కూర్చోనేది కనిపించడం లేదు సమ్మె నిలిపివేసేందుకు కనిపాదింపు చర్యలు తీసుకోకుండేటట్లు, సమ్మె విరమిస్తామని వీరు తమరంగంగా ప్రభుత్వం అందుకు అంగీకరించింది. రెసిడెంట్ డాక్టర్లు సమ్మెనాసిన కాలాన్ని జీతంలేని శలవుగా పరిగణిస్తామని విద్యార్థుల సమ్మెను పరిష్కరిస్తామని రాష్ట్ర ఆరోగ్యశాఖ సహాయమంత్రి చెప్పారు.

ఉప రాష్ట్రపతి ఎన్నికలో ముఖాముఖి పోటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 6 :

ఉప రాష్ట్రపతి పదవికి ఈ నెల 22న జరిగే ఎన్నికలలో ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఆర్. వెంకటరామన్‌కు, సమైక్య ప్రతిపక్ష అభ్యర్థి శ్రీ వి.సి. కాంబ్లేకు ముఖాముఖి పోటీ వుంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు సోమవారం గడువు ముగిసే వేళకు ఈ ఇద్దరే రంగంలో వున్నారు. ఉప రాష్ట్రపతి నామినేటెడ్ సభ్యులతో సహా పార్లమెంట్ ఉభయ సభల సభ్యులూ ఎన్నికలో పాల్గొంటారు. మొత్తం వోటర్లలో దాదాపు మూడింట రెండు వంతుల మెజారిటీవున్న ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి ఈ ఎన్నికలో గెలవడం ఖాయం.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, ఆగస్టు 6 :

హైదరాబాదు మార్కెట్‌లో ధరలు ఈ విధంగా వున్నాయి :

బియ్యం	పాతవి	రు. 365.00
హంస	కొత్తవి	రు. 250.00
	పాతవి	రు. 265.00
జొన్నలు	తెల్లవి	రు. 235.00
	పచ్చవి	రు. 150.00
మొక్కజొన్న	లోకరి	రు. 155.00
రాగులు		రు. 135.00
పప్పులు		రు. 145.00
గోధుమ :		
ఐస్వి		రు. 340.00
సర్బతి		రు. 235.00
అమృదాబాద్		రు. 540.00
నువ్వులు		రు. 835.00
మిర్చి	మేనిరకం	రు. 1230.00
పసుపుకొమ్ములు	పొట్టివి	రు. 1275.00
పొడుగువి		రు.
ఉల్లిపాయలు		రు. 95.00
ధనియాలు		రు.
చింతపండు		రు. 1350.00
బెల్లం		
అనకాపల్లి రకం		రు. 450.00
విజాపూరాడు రకం		రు. 330.00
పూరగాయలు 10 కేజీల ధర		
హిప్పాంగంతో :		
బంగాళదుంపలు		రు. 20.00
టమాటాలు		రు. 25.00
బెండకాయలు		రు. 35.00
వంకాయలు		రు. 17.00
పచ్చిమిర్చి		రు. 24.00
నంధి దరలు :		
అరటిపళ్ళు గెల (పచ్చవి)		రు. 25.00
మొసంబి వంద		రు. 30.00
యాపిల్స్ నంద		
రాయల్ డెలిషియస్		రు. 225.00
ద్రాక్ష కేజీ కాలాషాహి		రు. 5.00
అబ్బాస్ షాహి		రు. 4.00

సభలు-సమావేశాలు

సాయంకాలం 6 గంటలకి సికింద్రాబాదు హోటల్ పార్క్‌లేన్‌లో రోటరీ క్లబ్ సమావేశం. అం. టి. పి. చీఫ్ ఆడిటర్ శ్రీ పి. జి. ప్రసంగం.

దొంగలపై గ్రామీణుల ఎదురుదాడి

చింతలపూడి, ఆగస్టు 5 : చింతలపూడి సమీపంలోని రేచర్ల గ్రామంలో మొన్నరాత్రి గ్రామ ప్రజలు దొంగలను ఎదిరించి, వారితో తలపడిన అద్భుత సంఘటన జరిగింది.

ఏడుగురు దొంగలు ఈరంకి సుబ్బారావు ఆచారి ఇంట్లో ప్రవేశించి కిటికీ పెట్టెలను ఎత్తుకొని పోతుండగా ఇంటిలోనివారు లేచి కేకలుపెట్టారు. దీనితో దొంగలు రాళ్ళు విసిరారు. ఇంటి యజమాని ఆయన సోదరుడు కలసికొంగలపై కర్రలు విసిరారు. ఉభయుల మధ్య సంఘర్షణ జరిగింది. ఇరువర్గాల వారికి గాయాలు తగిలాయి. ఒకదొంగ తీవ్రంగా గాయపడటంతో అతడిని అస్పారక స్థితిలో పోలీసు అస్పత్రికి చేర్చారు అక్కడ అతను మరణించాడు. మిగిలిన అరుగురు దొంగలు పారిపోయారు. పోలీసులు ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారు. (క)

బస్సు రూట్ల జాతీయం: అభ్యంతరాలపై మంత్రిచే విచారణకు ఆపరేటర్ల నిరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 6 :

కడప జిల్లాలో బస్సురూట్ల జాతీయకరణపై అభ్యంతరాలు వినడానికి సోమవారం ఇక్కడి ప్రారంభించిన సమావేశం నుండి ప్రైవేట్ బస్సుల ఆపరేటర్ల అర్జంతరంగా వెళ్ళిపోయారు. ఆ జిల్లా ప్రైవేట్ బస్ ఆపరేటర్ల అభ్యంతరాలు వినడానికి సోమవారం మంత్రి నాలగురోజులపాటు సమావేశాలు ఏర్పాటు చేసినట్లు రవాణా మంత్రి శ్రీ ఎస్. సత్యనారాయణ విలేకరులకు చెప్పారు. రవాణా మంత్రిపై కొన్ని ఆరోపణలు ఉన్నందువల్ల అయన విచారణకూడదని, మరో కరెస్పాండెంట్‌ను నియమించాలని అన్నారు. బస్సు రూట్ల జాతీయకరణ గురించి రవాణా మంత్రి ముందుగానే ఒక నిర్ణయానికి వచ్చినట్టు ఉన్నందువల్ల అభ్యంతరాలు చెప్పినా లాభం లేదని కారణాలు చెబుతూ ఆపరేటర్లు మొదటిరోజు సమావేశం నుండి వెళ్ళిపోయినట్లు అయన తెలిపారు. కొందరు ఆపరేటర్లు పత్రికలకు వివరాలు చేరాలని, కొన్ని అంశాలపై వివరణ కోరాలని అయన అన్నారు.

కడప జిల్లా బస్సు రూట్ల జాతీయకరణకు సంబంధించిన 69 పథకాలలో 16 పథకాలను సోమవారంనాడు అభ్యంతరాలు వినడానికి చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఆపరేటర్లను మళ్ళీ పిలుస్తామని, తుది నిర్ణయం అనుసరించతగిన విధానం అమలుపరిస్తామని మంత్రి అన్నారు. సోమవారంనాడు వారు వెళ్ళిపోయిన తర్వాత కూడా కొందరి అభ్యంతరాలను వినడం జరిగిందన్నారు.

ఆపరేటర్లు నేడు మొదట సాధారణ అభ్యంతరాలు తెలిపారని, తర్వాత ఒక్కొక్క పథకాన్ని విడిగా విచారణకు చేపట్టగా, తొగడ చేసిన అభ్యంతరాలనే మళ్ళీ ఇప్పుడు కూడా చెప్తున్నామని చెప్పారని మంత్రి అన్నారు.

కడప జిల్లాలో ఈ 69 పథకాల క్రింద 108 బస్సులను ప్రవేశపెడతామని మంత్రి చెప్పారు. ఇందుకు మరో రెండు నెలలు పడుతుందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం ఐదు వందల పథకాలను దశలవారీగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈపథకాలను ప్రవేటు బోట్ల ప్రస్తుతం 750 ప్రైవేట్ బస్సులు నడుస్తున్నాయని అన్నారు.

ఈ పథకాలు నెల్లూరు, ఒంగోలు, కరీంనగర్ వరంగల్ జిల్లాలలో, విజయవాడ పట్టణంలో చేపడతారు. మొదట కడపజిల్లా, విజయవాడ పట్టణంలో అమలు చేసి, తర్వాత మిగిలినవి చేపడతారు. అప్పు ఒకేసారి ప్రైవేటుదారులకు ఆర్థిక వనరులు లేవన్నారు.

మానవతావాది ఇందిరాగాంధి

న్యూఢిల్లీ, ఆగస్టు 6

క్రమదనమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి జపాముఖ్య సేవలకు రాష్ట్రపతి శ్రీ జైల్ సింగ్ ప్రసంశించారు. ఆమె మానవతావాది అని కొనియాడారు.

శ్రీ సర్దార్ పాటీ రచించిన "ఇందిరా గాంధీ పుస్తకాన్ని ఆవిష్కరిస్తూ, శ్రీమతి గాంధి ఎదుర్కొన్న సమస్యలు బాలా ఎక్కువని, ఇవి సమస్యలు శ్రీ నెహ్రూ కూడా ఎదుర్కొలేదని చెప్పారు. కవాలను ఎదుర్కొని వాటిని అధిగమించే అద్భుతమయిన శక్తి ఆమెకు కలదని, ఇదే ఆమె వ్యక్తిత్వానికిమరింత వన్నె తెస్తోందని చెప్పారు.

"ఒక గొప్ప వ్యక్తి గురించి ఇది బాలా చిన్న పుస్తకమ. చెప్పదలచుకున్న విషయాన్ని స్పష్టంగా ఆయన ఇందులో వ్రాశారు. శ్రీమతి గాంధి తమకంటే శ్రీ నెహ్రూ గారిని, కాశ్మీరీనిలని ఎంతో పెర్కొన్నారు. ఇతరుల కొందరు తమ మంచి వారసత్వాన్ని కలుపుకొంగలు చేశారు. కాని శ్రీమతి గాంధి అలాగాక తమ శక్తితో, పనితో దానికి మరింతగా మెరుగులు దిద్దారు.

ఎవరియినాఒకరు చేసే దానికితిరిగి మరచి పోవడం యీరాడు ఒక ఫ్యాషన్ అయింది. వినూత్న ఉద్యమ నాయకత్వంతో ఆమెకు ప్రపంచఖ్యాతి లభించింది. ఇది ఆమె పట్ల ద్వేషం రేకెత్తించింది కూడా.

శ్రీమతి గాంధి తమ దారికి అడ్డు వచ్చేవారిని క్షమించరని తరచు భావిస్తూ వుంటారు, కాని ఆమె జరిగింది మరచి పోతారు. క్షమించాలంటే అయితే ఆ నవి విదానంగానే జరుగవచ్చు. శ్రీ నెహ్రూ త్వరగా క్షమించేవారు."

శ్రీ సత్యపాల్ స్వాగతమిస్తూ, శ్రీమతి గాంధి ప్రసంగంలో అగ్రనాయకులలో ఒకరని చెప్పారు. 127పుటలు, పెక్కు ఛాయాచిత్రాలుగల ఈ పుస్తకం శ్రీమతి గాంధికి ఒక గొప్ప ప్రశంసగా ఉద్దేశించబడ్డదని, ఆమె మంచి, మానవతా దృష్టిగలవ్యక్తి అని తెలిపారు.

రచయిత శ్రీ స్వరాజ్ పాల్ మాట్లాడుతూ, ఈ గ్రంథం ఒక సాహితీ ఖడ్గంగా వుండాలని తమ అభిప్రాయం కాదన్నారు. ప్రపంచంలో ఒక అసాధారణ వ్యక్తినట్ల ఒక సామాన్యుని కావాలేనని పేర్కొన్నారు.

మలేరియా నిరోధానికి టీకా మందు

వాషింగ్టన్, ఆగస్టు 6

మనిషిని నీర్సి పిప్పిచేసే మలేరియా వ్యాధికి టీకా మందు కనిపెట్టడానికి నెలవత్సరాల తరబడిగా సాగిన పరిశోధనలు ఎట్టకేలకు జయప్రదం అయ్యాయి.

మలేరియాను వృద్ధిచేసే సూక్ష్మక్రిమి జీన్‌ను గుర్తించి దానిని పునఃసృష్టించిన వైద్యులు చేయడంలో ఒక అమెరికన్ శాస్త్రజ్ఞుల బృందం విజయం సాధించింది.

ఇందుతో మలేరియా టీకా మందు తయారికి గల ప్రధానమైన అవరోధం తొలగిపోయిందని అంతర్జాతీయ జీవివృద్ధి సంస్థ ప్రధానాధికారి శ్రీ హెంరీ పెక్ వర్సెస్ ఒక పత్రికా గోష్ఠిలో ప్రకటించాడు.

ఏడాది ఏడాదిన్నర కాలంలో ఈ టీకా మందు మానవులపై ప్రయోగాలు జరిపేందుకు సిద్ధం కాగలదని, అయితే దేశంలో ఈ మందు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి రాగలదని అయన అన్నాడు.

న్యూయార్క్ యూనివర్సిటీలో 20 సంవత్సరాల పాటు సాగిన ఈ పరిశోధనలకు 3 కోట్ల 50 లక్షల డాలర్ల అర్థిక సహాయం అందచేయబడింది.

ఆఫ్రికా, ఆసియా, మధ్య, దక్షిణ అమెరికాలలో ఈ మందు అవసరం ఎంతైనా వుంది. ఈ ప్రాంతాలలో పొలంగు కనీసం 2100 లక్షల మంది మలేరియా వ్యాధి పీడితులౌతున్నారు.

ఒక్క ఆఫ్రికాలోనే మలేరియా వ్యాధికి మరణిస్తున్న బాల బాలికలుచిల్లర పాలకు 10 లక్షలు. మలేరియా వ్యాధి పీడితులు ఇప్పుడు కొత్తగా కలిపెట్టిన టీకామందే శరణ్యం.

ఇంటర్మీడియట్‌బోర్డు లీల-విద్యార్థుల గోల

అనంతపురం, ఆగస్టు 6

శ్రీ ఎస్. రాజగోపాలరెడ్డి అనే విద్యార్థి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1982-84 లో ఎం. పి. సి. పరీక్ష, రెండవ సంవత్సరం పరీక్షలో ఆ జూనియర్ కళాశాలనుండే 559883 రిజిస్టర్ నంబరుతో 1984 మార్చిలో పరీక్షకు కూర్చుండు. కాని శ్రీశ్రీశ్రీ ఇంటర్మీడియట్ బోర్డువారు పంపిన మార్కులు జాబితా చూచి దిగ్భ్రాంతుడయ్యాడు.

ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష వ్రాశాడు. కాని బోర్డువారు మాతృభాషపైనగల అభిమానంతో తెలుగు మీడియం అన్నారు.

(2) ఈ విద్యార్థి రెండవ భాష సంస్కృతం. ఈ భాషలో 1983 మార్చిలో పరీక్ష ఇచ్చాడు. 74మార్కులు వచ్చాయి. ఈ మార్కుల జాబితాలో "ఎఫ్" అని అంగ్లాక్షరం వుంది.

(3) ఈ విద్యార్థి కెమిస్ట్రీ థియరీ పేపర్ II పరీక్ష వ్రాశాడు. మార్కుల జాబితాలో "పి" అనే అంగ్లాక్షరం వుంది, అంటే పరీక్షకు హాజరు కాలేదన్నమాట.

ఇలాగు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నుండి ఇంగ్లీష్ మీడియం పడివిట్లు. సంస్కృతం పేపర్ I లో 74మార్కులు వచ్చినట్లు, కెమిస్ట్రీ పేపర్ II కానిపట్లు ఒక ఉత్తరం తీసుకొని, ఒరిజినల్ మార్కుల జాబితాకూడా కలిపి శ్రీశ్రీశ్రీ బోర్డువారికి జూలై 16న అందజేశాడు. కాని ఇంటర్‌నకు దానికి జవాబులేదు. అలస్యమైతే డిగ్రీకోర్సులకు దరఖాస్తులు పంపడానికి వ్యవధి వుండదు. కనుక ఈ సంవత్సరం వృధాఅవుతుందేమోనని భయపడుతున్నాడు. అధికారులు పరిస్థితిని పరిశీలించి, డిగ్రీకోర్సులో ప్రవేశానికి అవకాశము కల్పించాలని ఈ విద్యార్థి కోరుతున్నాడు. (వి)

ఒలింపిక్ క్రీడల్లో పతకాల వివరాలు

	స్వర్ణ పతకాలు	రజత పతకాలు	కాంస్య పతకాలు	మొత్తం
అమెరికా	43	35	14	92
రొమేనియా	15	9	5	29
చైనా	13	6	5	24
ఇటలీ	8	2	5	15
పశ్చిమ జర్మనీ	7	11	12	30
జపాన్	7	4	8	19
కెనడా	6	8	7	21
ఆస్ట్రేలియా	3	7	10	20
ఫిన్లాండ్	3	1	2	6
బ్రిటన్	2	3	11	16
ఫ్రాన్స్	2	2	6	10
నెదర్‌లాండ్స్	2	2	4	8
న్యూజిలాండ్	2	-	1	3
మెక్సికో	1	2	1	4
దక్షిణ కొరియా	1	2	1	4
బెల్జియం	1	1	2	4
స్వీడన్	-	5	5	10
స్విట్జర్‌లాండ్	-	2	2	4
బ్రెజిల్	-	1	-	1
కొలంబియా	-	1	-	1
పెరూ	-	1	-	1
నార్వే	-	1	2	3
తైవాన్	-	-	1	1
యుగోస్లావియా	1	-	3	4
గ్రీసు	-	1	1	2
ఆస్ట్రేలియా	-	1	1	2
డెన్మార్క్	-	1	2	3
వెనిజులా	-	-	1	1
స్పెయిన్	-	1	-	1
జమైకా	-	-	1	1
పోర్చుగల్	-	-	1	1

బాక్రా కాల్వకు గండ్లు హర్యానాకు తీవ్ర నష్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 6 :

భాక్రా ప్రధాన కాల్వకు పెద్ద గండ్లు పడ్డాయి. హర్యానా అని, ఈ నష్టం గురించి మదింపు చేసి నివేదిక సమర్పించవలసిందిగా ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం కోరిందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ రావు బీరేంద్ర సింగ్ లోక్‌సభలో చెప్పాడు.

ప్రొఫెసర్ మధు దండవతే ప్రశ్నలకు సమాధానమిస్తూ, పంజాబ్‌లో కొన్ని ప్రాంతాలు దెబ్బతిన్నాయని అయితే హర్యానాలో జరిగినంత నష్టం జరిగ లేదని మంత్రి వివరించాడు.

రాజస్థాన్ భాక్రాకాలువ నీరు పెద్దగా వాడకోడు కాబట్టి ఆ రాష్ట్రానికి జరిగిన నష్టం యాడా తక్కువేనని అయిన అన్నాడు.

పంజాబ్‌లో ఇటీవలి వర్షాలవల్ల వ్యవసాయరంగంలో దేశం దెబ్బతిన్నదా అని శ్రీ దండవతే అడిగిన ప్రశ్నకు వ్యవసాయ కాలసహాయమంత్రి శ్రీ యోగేంద్ర మక్వానా సమాధానమిస్తూ, రైతులు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా 1983-84 సం॥ లో పంజాబ్‌లో వ్యవసాయరంగం అంతకుముందుకన్నా మెరుగ్గా వుందని చెప్పాడు.

పంజాబ్‌లో రైతులకు సహాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలుదర్శలు గా కొన్నాయని అయిన తెలిపాడు. దీర్ఘకాలిక రుణాల సమీక్ష గడువు పెంచడం స్వల్పకాలిక రుణాలు మధ్యకాలిక రుణాలుగా మార్చడం ఈ చర్యల్లో కొన్ని అని మంత్రి వివరించాడు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం కోరిక ప్రకారం పూర్తి స్థాయిలో రూ. 122.5 కోట్ల రుణం ఇవ్వడానికి జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు అంగీకరించిందని శ్రీ మక్వానా చెప్పాడు.

అలాగే అలజడుల కారణంగా పాత బకాయిలు చెల్లించ లేని రైతులు కూడా బ్యాంకు కాలపరిమితి పొడిగించడానికి అనుమతిస్తున్నదని మంత్రి చెప్పాడు.

మృతులకు అంత్యక్రియలు

సుదరాసు, ఆగస్టు 6

బాంబు ప్రేలుడులో గత గురువారం మీనంబాక్కం విమానాశ్రయంలో మరణించిన 24 మంది శ్రీలంక పౌరుల కళాలను సోమవారం మధ్యాహ్నం మైలాపూర్ స్మశానంలో దహనంచేశారు. మృతుల బంధువుల సమక్షంలోనే యీ దహనక్రియలు జరిగాయి.

బౌద్ధ సంప్రదాయం ప్రకారం ఇరవై మంది బౌద్ధుల్లకు దహన సంస్కారం జరిగింది. నలుగురు క్రైస్తవస్తులు దరించిన బౌద్ధవస్త్రములు అంత్యక్రియలు నిర్వహించారని శ్రీలంక డిప్టీ హైకమిషనర్ శ్రీ ఎస్. పియసేన తెలియజేశారు. ఇద్దరు హిందువులు, ఇద్దరు క్రైస్తవుల శవాలను వారి వారి ఆచారాలప్రకారం అంత్యక్రియలు జరిగాయన్నారు.

మృతుల శవాలపై శ్రీలంక హైకమీషనర్ శ్రీ బెర్నార్డ్ తిలకరత్నే, శ్రీ పియసేన పుష్ప గుచ్చాలు ఉంచారు. తమిళనాడు ప్రభుత్వం తరపున కూడా పుష్ప గుచ్చాలు సమర్పించారు. మృతుల బంధువులు సుమారు 200 మంది తమ వారి అంత్యక్రియల అనంతరం పొయం ప్రత్యేక విమానంలో స్వదేశం వెళ్ళారు.

నాగభూషణ్ పట్నాయక్‌కు ఆపరేషన్

భువనేశ్వరం, ఆగస్టు 6 :

ఒడిశా చీఫ్ మంత్రి శ్రీ నాగభూషణ్ పట్నాయక్‌కు ఇక్కడి కింగ్ జార్జ్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేశారు. అది విజయవంతమైందని శ్రీ పట్నాయక్ మేనల్లుడు శ్రీ యు. నాగభూషణం చెప్పాడు.

నాగభూషణ్ పట్నాయక్‌కు కిన్న తరచు తొడ ఎముక జబ్బు సమస్యం నెలకొంది వారికి అనుమతిలో చెప్పారు. డా. రామారావు డా. ప్రేమలతల సహాయంతో ప్రొఫెసర్ రామారావు ఆపరేషన్ చేశారు.

ఆపరేషన్ అనంతరం శ్రీ పట్నాయక్ కోలుకుంటున్నారని శ్రీ నాగభూషణం అన్నారు.

సోషలిస్ట్ ఉద్యమ స్వర్ణోత్సవాలు

హైదరాబాదు, ఆగస్టు 6 :

సోషలిస్ట్ ఉద్యమ స్వర్ణోత్సవాలు, ఆగస్టు విప్లవ దినోత్సవం ఈ నెల 8, 9 తేదీల్లో ఇక్కడి గాంధీ భవనంలో జరుగుతాయి. ఈ ఉత్సవాల్లో శ్రీ అచ్యుత్ పట్వర్ధన్ పాల్గొంటారు. 9వ తేదీ సాయంత్రం జరిగే కార్యక్రమంలో అయిన విశేష సంచికను ఆవిష్కరిస్తారు.

బాంబు ప్రేలుడుపై సమష్టి విచారణ ప్రశ్నే లేదు

న్యూఢిల్లీ, ఆగస్టు 6 :

మద్రాసు మీనంబాక్కం విమానాశ్రయంలో బాంబుప్రేలుడు గురించి శ్రీలంక ప్రతినిధులతో కలిసి సమిష్టిగా విచారణ జరిపే ప్రశ్నే లేదని టూరిజం, పౌర విమానయానశాఖ మంత్రి శ్రీ జగదీష్ అలంబాని రాజ్యసభలో స్పష్టంచేశారు.

తన ప్రకటనపై సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, తమిళనాడు డి. జి. సి. పౌర విమానయానశాఖ డైరెక్టర్ జనరల్ అన్నివిధాలా దర్యాప్తు చేస్తున్నారని, ఏ దశలో కూడా సమిష్టివిచారణకు మనము అంగీకరించలేదని, ఈ విషయంలో శ్రీలంక ప్రధాని శ్రీ ప్రేమదాస ప్రకటన దుర్వ్యాఖ్యకరమైనట్టిదని శ్రీ జగదీష్ అలంబాని అన్నాడు.

"మనదేశ చట్టం ప్రకారమే విచారణ జరుగుతుంది. ఇందుకు అధికారులున్నారు. ఎవిడెన్సులు వున్నాయి. వేరే ఎవరి సహాయం మనకు అవసరం లేదు" అని అయిన అన్నాడు

న్యాయ విచారణ జరపాలన్న సభ్యుల డిమాండ్‌ను మంత్రి తిరస్కరించారు.

మీనంబాక్కం విమానాశ్రయంలో అంతర్జాతీయ విమాన సర్వీసులు ఇ॥ శనివారం తిరిగి ప్రారంభమయ్యాయని మంత్రి చెప్పారు.

ఒరవుకి మాతలు మంగిన వస్తాద్ తుంగభద్ర ప్రయాణం

లాస్ ఎంజిల్స్, ఆగస్టు 6 :

ప్రపంచ ఒలింపిక్స్ క్రీడల్లో వస్తాద్ కామన్ నన్ జాన్‌కి వచ్చిన పెండ్ల పతకాన్ని ఒలింపిక్స్ అంతర్జాతీయ కమిటీ స్వాధీనం చేసుకొని అతనిని ఇంటికి వంపివేసింది.

తాడేసిన ముక్కుకు చెప్పు తగిలితే 10 రోజులు ఆస్పత్రిలో ఉండవలసి వచ్చింది. దాంతో 10 కిగ్రా. బరువు తగ్గాడు, ఒలింపిక్స్ నిబంధనల ప్రకారం బరువు ఉండటానికి అతడొలిక్ స్టెరాయిడ్ మాత్రలు మింగాడు. అట్టి వాడడం ఒలింపిక్ నిబ

రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ సంస్థల సిబ్బంది దుస్థితి

గుంటూరు, ఆగస్టు 6: ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ సంస్థల సిబ్బంది సంఘం దిన్నపాడు రాష్ట్ర సమావేశాలు జూలై 29, 30 తేదీల్లో గుంటూరులో జరిగాయి. రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ చేగొండి హరిరామ జోగయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అధికార పక్షానికి చెందిన పలువురు శాసన సభ్యులు కూడా పాల్గొన్నారు.

మన రాష్ట్రంలోని దేవాదాయ ధర్మాదాయ సంస్థలలో పని చేస్తున్న సిబ్బంది ధార్మిక పరమైన పూజారులు వంటి వారుగాక 7 వేల మందికి పైగా ఉన్నారు. వీరిలో గుమస్తాలు, పైపేస్కులు వంటివారు, అటెండర్లు, వాచ్‌మెన్‌లు, తోటలు వంటి వారున్నారు. (శ్రీశైలం, అన్నవరం, యాదగిరిగుట్ట దేవుళ్లు, తిరుపతి, సింహాచలం, ద్వారకా తిరుమల, భద్రాచలం దేవస్థానాలు మినహా)

దేవాలయాల పరిపాలన వ్యవహారాలని నిర్వహణలో వీరు ప్రధాన కృషి జరుపుతున్నారు. వీరి పైనే దేవాలయాల పనులు, అభివృద్ధి ఆధారపడి ఉన్నవి. అయితే వీరి ఉద్యోగ పరిస్థితులు సమాచార శాఖ మంత్రి శ్రీ జోగయ్యకే అర్థం కల్గించాయి. ఇంకా కేవలం రోజులలో కూడా ఉద్యోగ (భద్రత లేని పరిస్థితులున్నాయా అని ప్రశ్నించారు.

ప్రమోషన్లు, పెన్షను ప్రొవిడెంట్ ఫండ్, శెలవులు వంటి ఎటువంటి సౌకర్యాలు లేవు. అసలు దూర ప్రాంతాలకు బదిలీలు, ఉద్యోగ విరమణ వంటి నిబంధనలను మాత్రం వర్తిస్తున్నారు. ఒక పైపు దేవాదాయ శాఖ అధికారుల పెత్తనం, మరో పైపు ధర్మకర్తల అదేశాల మధ్య నలిగిపోతున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి, అన్ని దేవాలయాలలోని ఉద్యోగులకు ఒకే పరిధి క్రింద చేసుకు వస్తే గాని వీరి సమస్యలకు పరిష్కారం లభించదని సభ్యులు తమ సభ్యులు సూచించారు. అధికారుల ఇష్టప్రకారం జీతాలు నిర్ణయించడం, ఉద్యోగం నించి తొలగించడం, ప్రమోషన్‌లు ఇవ్వడం చేస్తున్నారు. కాని నిర్దుష్టమైన సర్వీసు నిబంధనలను రూపొందించే ప్రయత్నం చేయక పోవడం విచారకరం.

ఉద్యోగ భద్రత కల్పించి అన్ని తరగతుల సిబ్బందికి సర్వీసురికార్డులను నిర్వహించాలని చిత్తూరు వారైగా అన్ని తరగతుల సిబ్బందికి సీనియారిటీ జాబితాలు రూపొందించాలని, ప్రభుత్వం ప్రకటించిన జీవన సౌకర్యాలను వినియోగించుకొనే అవకాశం కల్గించాలని, ప్రస్తుతం అమలులో ఉన్న జీతం స్కేలులను అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

కార్యనిర్వహణాధికారుల పదవులలో ఖాళీ ఏర్పడినప్పుడు రెవెన్యూశాఖ నుండి గాక కింది ఉద్యోగులకు ప్రమోషన్ ఇచ్చి నింపాలని, పైస్థాయి దేవస్థానాలలో ఖాళీలు వచ్చినప్పుడు కింద స్థాయి గల దేవస్థానాలలోని సిబ్బందికి ప్రమోషన్ యిచ్చి నింపాలని సమాచార శాఖ మంత్రి ద్వారా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు సమర్పించిన వినతిపత్రంలో కోరారు.

గ్రూపు ఇన్సూరెన్సు పథకం, కుటుంబ సంక్షేమ పథకాలను అన్ని హోదాలలోని సిబ్బందికి నిర్దుష్టంగా అమలు చేయాలని జీతాలను నేరుగా ప్రభుత్వమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. దాన్ కమీషన్ నివేదికను అమలు చేయాలని సూచించారు.

సమావేశాలలో శాసన మండలి సభ్యులు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ఒక సమంజసమైన వివరణ ప్రవేశపెట్టారు. దేవాలయాల అభివృద్ధి ద్వారానే సిబ్బంది స్థితిగతులు మెరుగు పడటం సాధ్యం కాగలదని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో పలు దేవాలయాల పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. ఒక్కొక్క దేవాలయానికి వేల కొలది ఎకరాల భూములున్నప్పటికీ కవులుదారి చట్టం ముసుగులో ఆదాయాలను, పలుకుబడి కల్గిన వారు స్వాహా చేస్తున్నారు. అవినీతి అక్రమాలకు దేవాలయాల పరిపాలన మారు పేరుగా ఉన్నది.

దేవాలయాల పరిపాలన నిర్వహణలను మెరుగు పరచడానికి ధార్మిక కేంద్రాలుగా విరాజిల్లడానికి సిబ్బంది తమ వంతు కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వహించాలి. మరొక పక్కన వారి ఉద్యోగ భద్రత కొరకై ప్రజాస్వామిక విధులు, పాలకులు తగు చర్యలు గైకొనాలి.

రాయలసీమకు అన్యాయం జరిగితే పదవులకు రాజీనామా : షకీర్

అళ్ళగడ్డ, ఆగస్టు 6: అళ్ళగడ్డ పట్టణానికి తెలుగుదేశం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ మంత్రులు శ్రీ మహమ్మద్ షకీర్ విచ్చేసిన సందర్భంలో స్థానిక పంచాయతి అధ్యక్షులు శ్రీ ఎస్. వి. నాగిరెడ్డి స్వాగతం పలికారు.

పంచాయితీ బోర్డు భవనంలో జరిగిన సమావేశానికి అయన శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశానికి పత్రాల శాసన సభ్యులు శ్రీ పరిటాల రెడ్డి అళ్ళకూరు శాసన సభ్యులు శ్రీ వి.వి. వెంకటరెడ్డి ఎమ్మిగనూరు శాసనసభ్యులు శ్రీ బి. వి. మోహనరెడ్డి శాసన మండలి సభ్యులు శ్రీ వెంకటస్వామి ఆళ్ళగడ్డ కో చైర్మన్ శ్రీ రంగనాయకులు శ్రీ శేషన్న, మరి ముగ్గురు శాసన సభ్యులు ఆంధ్రప్రదేశ్ మంత్రులు శ్రీ మహమ్మద్ షకీర్ హాజరైనారు.

పంచాయితీ ఉప సర్పంచ్ శ్రీ టి. బాల సుబ్బయ్య వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రంలో పత్రాల మండలి అళ్ళగడ్డ మీదుగా మైదుకూరునుండి కడప వరకు రైల్వే రహదారిని ఏడవ పంచవర్షప్రణాళికలో చేర్చుటకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించాలని పత్రాలపల్లి బ్రిడ్జి ఎత్తు పెంచి త్వరగా పెంచాలని, అహోబిలం నల్లమల కనుమలలో అపారంగా ఖనిజ సంపద మూలికలు అనేకం ఉన్నందున పరిశ్రమలు నెలకొల్పాలని అళ్ళగడ్డ జూనియర్ కళాశాలను యిదే విద్యాసంవత్సరంలో కళాశాలగా గుర్తించాలని స్థానిక ప్రభుత్వపైద్యశాలను 10 పడకల నుంచి 30 పడకలు పెంచి, ఎక్స్‌రే యు.వి.సి వంటి పరికరాలు, వైద్యశాల భవన నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

శాసన సభ్యులు శ్రీ ఎస్.వి సుబ్బారెడ్డి అధ్యక్షోపన్యాసంలో వైద్యశాల అభివృద్ధికి మన ప్రజలు లక్ష రూపాయలు కళాశాల అనుమతికి 4 లక్షల రూపాయలు వెచ్చించాలి అన్నదుచే యి విషయం మనమందరం అలోచించాలని త్వరలో ఈ పనులు అన్ని సమకూర్చుటకు ప్రభుత్వానికి తెలిసి అనతి కాలంలోనే పనులు జరుగులాగున చూడగలనని తెలిపారు.

వచ్చిన మంత్రులు కాశామాత్యులు వినతి పత్రంలో తెలిపిన విషయాలకు సమాధానం యివ్వక పోయినను రాయలసీమకు ఎంతమాత్రం అన్యాయం తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూ చేయదని అట్లు చేయడానికి వీలుపడదని ఈ విషయం రాయలసీమ సమస్యలను పర్యంతడం జరిగిందని రాయలసీమ పరిస్థితి ఉద్యోగులని 6 మాత్రమే పదకం తప్పక అమలు కాగలదని. తెలుగుగంగ పథకంలో మనకు రావలసిన నీటి వాటా జలం అందగలదని. అభివృద్ధి పనులన్ని త్వరితగతిన చేపట్టడం జరుగుతుందని రాయలసీమ ఉద్యోగులని యనుల్ కలలో జరిగిన అన్యాయం వాస్తవమైనను అందుపై పై ఉపే ప్రభుత్వం పర్య తీసుకొనుచున్నదని తెలిపారు.

ప్రభుత్వం రాయలసీమకు జరిగిన అన్యాయాన్ని పెడచెవిన పెట్టితే మా పదవులకు రాజీనామా అందిస్తేయడం జరుగుతుందని పదవులను అంటిపెట్టుకుని, అభివృద్ధికి జరిగే అన్యాయాన్ని చూడలేమని తెలిపారు.

తర్వాత రంగనాయకులు, శ్రీ వెంకట స్వామి, శ్రీ శేషన్న, మొదలగు వారు రాయలసీమ ఉద్యమంలో ప్రజలు ఎవ్వరు పాల్గొనరాదని కోరారు.

సమితి అధ్యక్షులు శ్రీ సి.మద్దిలేటిరెడ్డి రాయలసీమ అభివృద్ధి విషయంలో ప్రజలకు వున్న అనుమానాలను త్వరిత గతిన పై దొలగించాలని కోరారు. శ్రీ ఎస్. వి. నాగిరెడ్డి వందన సమర్పణ గావించారు. (కం)

యన్. రామారావుకు గుంతి జర్నలిస్టుల అభినందన

గుత్తి, ఆగస్టు 6. అనంతపురంలో ఆంధ్రప్రదేశ్ విలేఖరి శ్రీ యన్. రామారావు మునిసిపల్ వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనందులకు గుత్తి పాలూకా జర్నలిస్టులు హర్షం తెలిపారు.

జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య కార్యవర్గ సభ్యులు శ్రీ బత్తుల వెంకట రామిరెడ్డి అభినందనలు తెలుపుతూ ఆంధ్రప్రత్రిక విలేఖరి గానే కాక అదనపైన అనేక సంస్థలతో సాన్నిహిత్యంకలిగి అధ్యక్షులుగా కార్యవర్గ సభ్యులుగా నిరంతరం ప్రజల పాక్షికత్వం లో మెలగుతూ ప్రజల ప్రేమకు పాత్రుడైన సభ్యుల రామారావుకు తగిన పదవి లభించిందుకు పత్రికా రచయితలు దరికి సంతోషముగానున్నదని, భగవాన్లు అయనకు ఇతోధిక ఆరోగ్య సౌభాగ్యాలతో సంగి ఇంకా ఉన్నతపదవులు అలంకరించు లాగున చూడాలని ఆయన కోరారు. (కం)

7 న నల్గొండ బంద్: బి.జె.పి. హెచ్చరిక

హైదరాబాదు, ఆగస్టు 5: భారతీయ జనతాపార్టీ నాయకులను కార్యకర్తలను వెంటనే విడుదల చేయకపోతే ఈ నెల 7వ తేదీన "నల్గొండ బంద్" జరపగలమని బి.జె.పి హెచ్చరించింది.

బంద్‌ను విజయవంతం చేయాలని బి.జె.పి. ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

ఇటీవల నల్గొండలో జరిగిన మత కలహాల వాస్తవాలను తెల్పుటకు భారతీయ జనతాపార్టీ ఒక నిజనిర్ధారణ సంఘాన్ని ఇక్కడకు పంపినట్లు పార్టీ రాష్ట్ర కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

భారతీయ జనతాపార్టీ రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులు శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి ఉపాధ్యక్షులు శ్రీ పి. అశోక్ కుమార్ లతో కూడిన ఈ కమిటీ వాస్తవాలను తెలుసుకొనేందుకు నల్గొండ పంపర్యించింది.

భారతీయ జనతాపార్టీ జిల్లాశాఖకు శ్రీ ఒరిగంటి రాములు, శ్రీ మైసయ్య శ్రీ పెట్టపల్లి విశ్వనాథంలను జాతీయ భద్రతాచట్టంక్రింద అరెస్టుచేయడం చట్ట వ్యతిరేకమైన చర్య అని కమిటీ తమ నివేదికలో పేర్కొన్నది.

ఈ ప్రాంతంలో కర్ఫ్యూ అమలు చేసినప్పటికీ పోలీసుల వేధింపులవల్ల ఇక్కడ ఉద్రిక్తపరిస్థితి. భయాందోళన కరమైన వాతావరణం నెలకొని ఉండడం వల్ల ఈ ప్రాంతమంతా కర్ఫ్యూవిధించినట్లున్నదని నిజనిర్ధారణ కమిటీ తెలిపింది.

నిజనిర్ధారణ కమిటీ నల్గొండజిల్లా కలెక్టర్‌ను, జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌ను కలిసి బి. జె. పి. నాయకులపై జాతీయ భద్రతా చట్టాన్ని ఉపయోగించడం. పోలీసుల వేధింపు కర్ఫ్యూవల్ల తమ వ్యతిరేకతను వ్యక్తంచేసింది. (హి. వ)

పాతబస్తీలో వార్డ్ కమిటీలు:

హైదరాబాదు, ఆగస్టు 5: పాత బస్తీలో వార్డ్ కమిటీలను ఏర్పాటుచేసి పరోక్షంగా సమావేశపై స్థితి గతులను తెలుసుకొంటూ ఉండాలని ఎ ఐ సి సి-ఐ ప్రధాన కార్యదర్శి శ్రీ జంధ్యాల జంద్రార్కర్ ఇక్కడ గాంధి భవన్‌లో నగర కాంగ్రెసు (ఐ) కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు.

పాత బస్తీ అల్లర్ల వెనుక బి. జె. పి. మతోన్మాదులు ఉన్నారని పి. సి. సి ప్రెసిడెంట్ డా. పి. రాజశేఖరరెడ్డి అన్నారు.

మాజీ మంత్రి పి. జనార్దనరెడ్డి ప్రసంగించారు.

గుంతి పట్టణం నాయీబ్రాహ్మణ సంఘం ఎన్నికలు

గుత్తి, ఆగస్టు 6: స్థానిక భారత సేవక్ సమాజ్ ఆడిటోరియంలో ఇటీవల జరిగిన నాయీబ్రాహ్మణ సంఘ సమావేశానికి జిల్లా నాయీబ్రాహ్మణ సంఘం సహాయకార్యదర్శి శ్రీ యం. నారాయణస్వామి అధ్యక్షత వహించారు. సెషన్ ఇదివరకు సంఘం ప్రతినిధి శ్రీ జి. సి. యల్లప్ప ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

మూడవ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొనబడింది. గౌరవ అధ్యక్షుడు శ్రీ పి. బి. రామన్న, అధ్యక్షుడు. యం. ముత్యాలప్ప. ఉపాధ్యక్షులు. ఓ. బి. సుబ్రమణ్యం కార్యదర్శి. కె. యం. నాగన్న. సహాయ కార్యదర్శి. యం. విన్న ఆంజనేయులు, కోశాధి కారి. పి. యం. అంజనేయులు. మరి 5 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. (కం)

కౌన్సిల్‌లో మెజారిటీ కోల్పోయిన ఫరూక్ వర్గం

శ్రీనగర్, ఆగస్టు 5: రాష్ట్ర శాసన మండలిలో నేషనల్ కాన్ఫరెన్స్ (ఫరూక్‌వర్గం) మెజారిటీని కోల్పోయింది. పాలక పక్షమైన నేషనల్ కాన్ఫరెన్స్ (అబిదా వర్గం) ఆ స్థానాన్ని ఆక్రమించుకున్నది. శాసన మండలిలోని 35 మంది సభ్యులలో 9 మంది పార్టీని ఫిరాయించడంలో అబిదావర్గం సంఖ్యా బలం 5 నుండి 14 కి పెరిగింది.

పాలక పక్షానికి ముగురు కాంగ్రెస్ (ఐ) సభ్యులు, ఒక ఇండిపెండెంటు మద్దతు కూడా ఉన్నది. పాలక పక్షానికి మొత్తం 18 మంది సభ్యుల మద్దతు ఉన్నది.

దీనితో ఈ పక్షం శాసన మండలి అధ్యక్ష పదవి తనకు రావాలనుకున్నది. ప్రస్తుతం ఈ పదవి ఖాళీగా ఉన్నది.

శాసన మండలి అధ్యక్షులుగా శ్రీ ఉదూపుల్లా సుప్రూవర్డి వ్యవహరిస్తున్నారు. అయన ఆ పదవి నుండి తప్పుకుని కొత్త అధ్యక్షుని ఎంపికకు దారిని సుగమం చేయాలని శాసనమండలిలోని నేషనల్ కాన్ఫరెన్స్ (అబిదా) కాంగ్రెస్ (ఐ) సభ్యులు సమిష్టిగా శ్రీ సుప్రూవర్డికి లేఖ వ్రాశారు. శ్రీ సుప్రూవర్డి వరూక్ వర్గానికి విధేయులు.

సచివాలయంలో కొత్త భవనానికి ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 5: సచివాలయంలో కొత్తగా కట్టిన 8 అంతస్థుల భవనానికి ప్రధాన కార్యదర్శి శ్రీ బ్రహ్మానంద్‌కుమార్ ప్రారంభోత్సవం చేశారు. దీనికి రూ 2-67 కోట్లు ఖర్చయింది. ఈ కొత్త భవనంలో ఆర్థిక వాణిజ్య శాఖలు పనిచేస్తాయి. ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ శంకరగుడుస్వామి, పి. ఎ. డి. కార్యదర్శి శ్రీ ఓ ఐ య్య. ఇతర అధికారులు హాజరయ్యారు.

రూ. 15.657 కోట్లతో కట్టే నూతన సచివాలయ భవన నమూనాయం 1990 నాటికి సిద్ధమవుతుంది.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

రారాజు — శాంతి, రాజేశ్వర్, సత్యం, విమల్, షామ్, శ్రీరమణ
గూండాలకు గూండా — సంగం
మీరా. రాజ్యలక్ష్మి. కృష్ణమహల్
మాయదారి మొగుడు — యశోధర, కారకరామ
ఇల్లాలు-ప్రియురాలు — వెంకటేశ్-70 అంజలి, మీరా డీలక్స్, కోహినూర్, కోఠి, శ్రీదేవి
శిరాలు కోటిగాడు — దేవి
జనసి జన్మభూమి — మదర్సన్ 70.
నరహంతకులు — చిత్రాజీ.
కుర్రకేష్టలు — దివిత్.
బోళాశంకరుడు — మనోహర్
దండయాత్ర — సుదర్శన 35.
మహానగరంలో మాయగాడు-సంధ్య 35
దొంగరి బ్రహ్మన్న — సంధ్య 70 ప్రకాశ్,
పెళ్ళారి — రీగల్
ఖయిదీ — పెరెక్ట్
బిల్లారంగా — బాలాజి
కిలాయి అల్లుడు — లక్ష్మి
ఈతిడ్డు ఇల్లాలిది — రామ్
మెర్రుపుదాడి — నర్తకి

హిందీ:

లాల్ — రామకృష్ణ 35, రాజాడీలక్స్. మిలన్
భానూన్ మేరీ ముట్టి మే-ప్రభాత్ 35 అంజలి, గోకుల్. ప్రభాత్ సుభాష్.
గోపి — విక్రాంతి
ది బర్నింగ్ ట్రైన్ — నవరంగ్
హమ్ రాజ్ — రాయల్
అబ్ ఆయేగా మజా — టివోలి
యాదగార్ — పరమేశ్వరి
పరాయీ — మహేశ్వరి -70. మంజు
తేరేమేరే బీచ్ మే — వెంకటరమణ, హీరో — పద్మ
స్వీకార్ కియామైనే — జమ్మద్
సోహినీ మహీవాల్ — సంతోష్, నటరాజ్.
మేరా జామ్ జోకర్ — దిల్‌షాద్
పైసాయా ప్యార్ — లత
అయా సావన్ జూమ్‌కే — ప్లాజా
బైజాన్ — రజక
ముక్కాలా — తిరుపతి
జట్టీ — అశోక్

ఇంగ్లీషు:

కండర్ వాల్ — రామకృష్ణ 70
గోర్ — లండ
నైట్ క్రాసింగ్ — పద్మావతి
కారియాస్ గర్ల్స్ — సంగీత్ 70
మహమ్మద్ అలీ — కిశోర్
ది వైల్డ్ బీస్ట్స్-వెల్లింగ్. ఆనంద్
అవరేజస్ డ్రేజ్ — శ్రీనివాస్, సూపర్‌మాన్ 3 — అమరావతి 70, క్రిస్ — ప్రభాత్ 70
వయోలెంట్ సిటీ — లిబర్టి
ఇట్స్‌హాట్ ఇన్‌పారడైజ్-లైట్‌హౌస్

మలయాళం:

ప్లేబాయ్ — క్రిస్టాండ్

ఉదయం సినిమాలు

తెలుగు:

గూండాలకు గూండా — దీపక్. మనోహర్, నవరంగ్
మాయదారి మొగుడు — సుదర్శన్ 35, విక్రాంతి, అమరావతి, రాజేశ్వర్
రారా — సంధ్య 35
బొట్టుకాటుక — గోకుల్
కటకటాల రుద్రయ్య — వజ్రాత్
ఆనంద భైరవి — వెంకటరమణ
నక్క హంతకులు — సంధ్య 70 (12 గం.)

హిందీ:

లాల్ — మంజు
గుప్తకాత్ర — లిబర్టి
ఆర్మీ — లక్ష్మి
కవచ్ — జమ్మద్
అబ్ ఆయేగా మజా — రాయల్
శేంభాభూనీ మైనే — సంతోష్
ఏక్‌దిన్ బహూకా — దిల్‌షాద్ సంగీత్
ఏక్‌దాన్‌హై హమ్ — ప్రభాత్ 70
బేకాబ్ — మహేశ్వరి
అర్థసత్య — స్వప్న
డిస్కో డాన్సర్ — పరమేశ్వరి
యార్దార్ — అనంద్
అప్నాపన్ — మిలన్
జస్ సంసారి — ప్రభాత్ 35
బుదాకపం — సెర్చింగ్
మధుమతి — రాజాడీలక్స్
మర్ ఏక్ మందిర్ — రామకృష్ణ 75
మక్సద్ — రామకృష్ణ 70

ఇంగ్లీషు:

హస్బీకార్‌డర్ — అప్సర్
క్యూబ — ప్రభాత్ 70 (1-45)
ది-ఇన్-లాస్ — కిశోర్
ఎర్ క్వాక్ — సంగీత్ — 70

మలయాళం:

సంతవం — టివోలి
వైట్ అంటిల్ మిడ్ నైట్ — ప్లాజా

బాట పాడయింది! బస్సు ఆగిపోయింది

గుత్తి, ఆగస్టు 6: గుత్తి తాలూకాలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గుత్తినుంచి పూడిపల్లికి వెళ్ళే రోడ్డు పూర్తిగా పాడయింది. వర్షం కారణంగా రోడ్డుపై వేసిన గరుసుఅంతా కొట్టుకుపోయి కంకరరాళ్లు తేలినవి. బాలాదోట్ల రోడ్డు తెగిపోయింది.

రోజుకొకసారి వచ్చే ఆర్. టి. సి. బస్సు రాకుండా నిలిచిపోయింది. వెంటనే తత్ సంబంధిత అధికారులు రోడ్డును రిపేరు చేయించి బస్సు మామూలుగా నడిచే ఏర్పాట్లు చేయాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు. (కం)

దర్శిపురం, ఆగస్టు 6: ఇటీవల ఇక్కడ సమావేశమైన తాలూకా వాల్మీకి సంఘం వారు వాల్మీకి కులానికి యావదాంధ్ర ప్రదేశ్‌లోని షెడ్యూల్డు తెగల జాబితాలో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

అలాగే ఈ తరాన్ని ప్రాంతీయ విభేదాన్ని తొలగించి షెడ్యూల్డు తెగలో పొందు పరిచే పరిశీలన వీరిని విముక్త జాతీయులుగానే పరిగణిస్తూ హరిజన గిరిజనుల కిచ్చే పదుపాయాలన్నింటిని యిచ్చేలా ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండర్ల పిలుపు ప్రకటన

No. 11/1984-85 తేదీ 19-7-1984

ఈ క్రింద పనులు చేయుటకై అర్హులైన రిజిష్టరైన కాంట్రాక్టర్లు మరియు ప్రఖ్యాతి గల సంస్థల నుండి పిలువబడిన టెండర్లు సర్వేక్షకుడు (ఆర్ & బి) నిర్మాణ విభాగము వారిచే ఈ దిగువ ప్రతి పనికి ఎదురుగా తెల్పిన తేదీల యందు మధ్యాహ్నం 3.00 గంటల వరకు అందుకొనబడును. టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు తెరువబడును. టెండర్ తెరువబడు సమయమున టెండర్‌దారులు లేదా వారి అధికారయుత ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడెదరు.

క్రమ సంఖ్య	పని పేరు	కాంట్రాక్టు పద్ధతి	దరావతు సొమ్ము మొత్తం: టెండరుతోపాటు సమర్పించు డి.డి.	దరావతు సొమ్ము మొత్తం: అర్హులైన సంస్థ సమర్పించు డి.డి.	అమలు పరచుటకు దరఖాస్తులు కోరే మొత్తం	టెండరు షెడ్యూళ్ళ ఖరీదు మరియు దరావతు సొమ్ము కింద ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర్న డ్రాఫ్ట్	పని పూర్తికి గడువు	టెండరు డాక్యుమెంట్ల అమ్మకం ఆఖరి తేదీ	టెండరు డాక్యుమెంట్ల స్వీకరణ ఆఖరి తేదీ	టెండర్ డాక్యుమెంట్ల తెరవడం తేదీ	టెండరు చెల్లింపు తేదీ	టెండరు నోటీసులో పేర్కొనబడిన తరగతి
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13
1)	మెదక్ జిల్లా-హైదరాబాద్-కరీంనగర్ దాండా రోడ్డుపై కి.మీ. 42/6 నుండి 47/0 వరకు హాట్ మిక్స్ ప్రాసెసింగ్ బి.టి. రిసర్ఫేస్ చేయుటకై ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	ఎల్. ఎస్.	రూ. 13500	రూ. 9000	ఎస్ఎస్ డి/ఎస్ ఎస్ డి క్రింద 7½% రన్నింగు బిల్లులనుండి రాబట్టుకోబడును	ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు (ర.&బ.) మండలి, మెదక్ హెడ్ క్వార్టర్స్ సంగారెడ్డి	12 నెలలు	రూ. 208/-	10-9-84	17-9-84 & 18-9-84	22-9-84	2వ తరగతి మరియు అర్హమైన సివిల్ కాంట్రాక్టర్లు
2)	మెదక్ జిల్లా-హైద్రాబాద్-కరీంనగర్ దాండా రోడ్డుపై కి.మీ. 50/0 నుండి 53/0 వరకు రోడ్డును వెడల్పుగా మార్చుటకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	ఎల్.	9000	6000	—డిటో—	—డిటో—	—డిటో—	208/-	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—

గమనిక: 1) టెండర్ షెడ్యూళ్ళకై పంపు దరఖాస్తులతోపాటు పైన 13 వ కాలంలో చూపిన విధంగా కాంట్రాక్టరుగా రిజిష్టరై వున్నట్లు తెల్పు నిదర్శన పత్రాలను మరియు ఏదేని ప్రభుత్వ శాఖల / ప్రభుత్వ యాజమాన్య సంస్థలలో ఈ తరహా పనులు నిర్వహించివున్న అనుభవం తర్గిచున్నట్లు తెల్పు నిదర్శన పత్రము టెండర్ డాక్యుమెంట్లు జారీ చేయకముందే దాఖలు పర్చవలెను.

2) టెండరు డాక్యుమెంట్లు ఖరీదును ఈ క్రింది హెడ్ ఆఫ్ అకౌంటునకు ఏదేని ప్రభుత్వ ఖజానా యందుగాని, లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేక జాతీయము చేయబడిన బ్యాంకులయందుసైనను 7 వ కాలంనందు చూపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్ & బి వారి పేర్న చెల్లించి, సదరు చలాను లేక డి. డి. టెండరు షెడ్యూళ్ళకై పంపు దరఖాస్తుతోపాటుగా జతపర్చి పంపవలెను. డాక్యుమెంట్ల ఖరీదును ఎట్టి పరిస్థితుల యందునూ తిరిగి చెల్లించబడదు.

హెడ్ ఆఫ్ అకౌంట్: - 882 Cash remittances & adjustments between officers rendering Accounts the same A. G. P. W. remittances, 111 other remittances (b) items adjustable by P.W. amount towards cost of tender documents.

3) టెండర్ డాక్యుమెంట్లు, ప్లానులు మరియు స్పెసిఫికేషన్లతో సహా యీ క్రింది సంతకందారుని కార్యాలయము నుండి పైన తెల్పిన విధంగా ఏ పని దినమునైనా పొందవచ్చును. టెండర్‌దారులకు సదరు డాక్యుమెంట్లు పోస్టు ద్వారా ఎట్టి పరిస్థితులయందును పంపబడవు.

4) ధరావత్తు సొమ్మును 7 వ కాలమునందు చూపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (ఆర్ అండ్ బి) వారి పేర్న ఈ క్రింది హెడ్ ఆఫ్ అకౌంట్‌కు చెల్లించి పొందిన చలాను టెండరుతోపాటు జత పరచవలయును. చెక్కులు అంగీకరించబడవు.

హెడ్ ఆఫ్ అకౌంట్:- K. - Deposit & Advances (b) Deposits not bearing interest — 843 Civil Deposit Security Deposit amounts towards EMD.

5) ఏ కారణములు తెలుపకుండగానే ఏదేని లేక అన్ని టెండర్లనూ తిరస్కరించుటకు టెండరీ అంగీకరించు అధికారికి అధికారం గలదు.

6) టెండర్లు అందుకొనేందుకై యీ టెండరు నోటీసునందు నిర్ణయించిన తేదీ ఒకవేళ అసాధారణ సెలవు దినమయిన పక్షంలో, టెండర్లు ఆ మరుసటి పనిరోజున 3.30 గం.కు తెరువబడును.

7) కంట్రాక్టర్లు, ఈ కార్యాలయపు సర్కులరు నెం. టి. యస్/83-1 తేదీ 12-12-83 ను పూర్తి వివరములలో తెలుసుకొనవలయును. అట్టి సర్కులర్ ప్రకటన టోర్డుపై గాని అంతరంగిక సహాయ నిర్వాహక అధికారి వద్ద గాని చూసుకొన వలెను.

8) టెండరుతోపాటు కట్టవలసిన ధరావత్తు డి. డి. వేరు కవరు నందు, టెండరు షెడ్యూలు వేరు కవరునందున ఉంచి వాటిని సీలువేసి తదుపరి రెండు కవరులను కలిపి జతపరచి కట్టి, టెండరు పెట్టెలో సకాలములో వేయవలెను. అటుల చేయని టెండరులు నిరాకరించబడవచ్చును.

9) టెండరు దరఖాస్తులు మరియు దానికి సంబంధించిన డ్రాఫ్టులు ప్రతి పనికి వేరు వేరు దరఖాస్తులు వేరు వేరు డి.డి.లు ఇవ్వవలెను.

(సం) కె. మల్లికార్జునరావు,
పర్యవేక్షక ఇంజనీర్,
(ఆర్ & బి), నిజామాబాద్ వారిని నిజామాబాదు.

DIPR No. 1561/Ad.1/C2/84

రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ సంస్థల సిబ్బంది దుస్థితి

HINDUSTAN PETROLEUM CORPORATION LIMITED
(A GOVERNMENT OF INDIA ENTERPRISE)

ఎల్‌పిజినకై హెచ్‌పిసి డిస్ట్రిబ్యూటరుకు గాను నోటీసు

1. ఈ దిగువ ప్రదేశములో నిరుద్యోగ పట్టభద్రుల (నిరుద్యోగ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లతో సహా) నుండి ఎల్‌పిజినకు ఒక డిస్ట్రిబ్యూటర్‌ను నియమించాలని హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ప్రతిపాదిస్తున్నది.

క్ర.నెం.	ప్రదేశము పట్టణం / ప్రాంతం	రెవెన్యూజిల్లా	రాష్ట్రం
1.	గుంటూరు	గుంటూరు	ఆం.ప్ర.

2. అర్హత: దరఖాస్తు దారుడు:
(ఎ) భారత జాతీయుడై యుండాలి.
(బి) దరఖాస్తు చేయుతేదీకి 21 సంవత్సరములకు తగ్గకుండా మరియు 35 సంవత్సరములకు మించకుండా వయసు వుండవలెను.
(సి) కనీసం గ్రాడ్యుయేట్ లేదా ఏదేని యూనివర్సిటీ నుండి ఏదైనా డిసిప్లిన్‌లో గుర్తింపబడిన తత్సమాన అర్హత.
(డి) గుంటూరు జిల్లా నివాసులై యుండాలి.
(ఇ) కనీసం రూ. 24,000/- అకు మించరాదు.
(ఎఫ్) ఏ అయిల్ కంపెనికిగాని. డీలరు/డిస్ట్రిబ్యూటరుగా అభ్యర్థి దగ్గర ఇంధనము (దరఖాస్తు పారంలో నిజనివర్చినట్లు) వుండకూడదు.

3. జాగ్రత్తగా పరిశీలించి, ప్రతి భాగమును కూడా పెర్వేరుగా దరఖాస్తు పారం దాఖలు పర్చాలి.

4. దరఖాస్తులు నిర్ణీత పారములలోనే దాఖ

బ్యాంకును మోసంచేసే యత్నం: మిల్లరు అరెస్టు

ఖమ్మం, ఆగస్టు 6: పట్టణంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ మెయిన్ బ్రాంచిలో పెద్ద ఎత్తున మోసం చేయడానికి ప్రయత్నం జరిగింది.

ఒక పారిశ్రామిక వేత్తను బ్యాంకు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి పట్టుకున్నారని, పత్రికల్లో తాబాకా ఆర్. ఆర్. బంగారుకు చెందిన వనమామామారావు అనే రైస్‌మిల్లు, తనమామవి గత 31వ పార్టీ చెక్కుతోపాటు బస్‌టవర్ సర్ ఇన్‌స్పెక్టరు శ్రీ తాజుద్దీన్ తెలిపారు.

వనమామారావుకు సైదాబాద్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో కాతాఉందని తెలిసింది. రామారావుకు బత్తుల సత్యనారాయణ రెడ్డి అనే కాంట్రాక్టరు 42 వేలు బాకీలు ఉందని, ఇటీవల రామారావు ఆ కాంట్రాక్టరునుకలిసి డబ్బు అడుగగా ఖమ్మం స్టేట్‌బ్యాంకులోతనకు కాతా ఉందని చెక్కురాసిస్తానని రామారావు చెప్పాడని పోలీసులు అన్నారు.

అయితే రామారావు తన చెక్కుపుస్తకంలో నింపి ఒక చెక్కుమీద తనకు ఋణం ఇవ్వవలసిన నారాయణరెడ్డి సంతకం పోర్జరీ చేసి చెక్కుమీద తన కాతాలో చెల్లింపుజరిగేవిధంగా 3 లక్షల 65 వేల రూపాయలకు రాసాడని చెప్పారు. చెక్కుపై వేసే స్టాంపులు కూడా రామారావు తయారు చేసి చెక్కు పై స్టాంపులు ముద్రించి నేరుగా క్యాషియర్ చేతికి చెక్కుఇచ్చి పట్టు చెక్కుమీద సంతకాలుచూసి బ్యాంకు జనరల్ ఆఫీసరు శ్రీ సుధాకరరెడ్డి అనుమానంతో మేనేజరుకు చూపించాడు. చెక్కుమీద ఉన్న సంతకానికి సంబంధించిన నారాయణ రెడ్డికి అక్కడ కాతాలేదనితెలిసింది.

నారాయణరెడ్డి స్టేట్ బ్యాంకులో కాతా ఉంది అని అనగానే నిందితుడు రామారావు అది స్టేట్‌బ్యాంకు ఆఫ్ హైదరాబాద్‌లోనేనని భ్రమపడి కాతాలేని వ్యక్తిపేర చెక్కురాసిపట్టు బడిపోయాడని తెలిసింది. రామారావుస్టాంపులు వాడిన తీరు తదితర బ్యాంకుకు సంబంధించిన పత్రికీ సంతకాలు నెల్లూరు రోజువ బ్యాంకులో రద్దు ఎక్కున ఉటుందన్న ఉద్దేశంతో బ్యాంకును మోసగించడానికి ప్రయత్నించాడని తెలిసింది.

అనుకు 3 లక్షల 65 వే. రూపాయలు వస్తాయన్న ఉద్దేశంతో డబ్బు పెట్టుకునేందుకు రామారావు ఒక [illegible] ఎంబుల్‌బ్యాగ్ కొని ఖమ్మంకు చెందిన వెంకటేశ్వరరావు అనే మైదరునుకు కూడా తనకు సహాయంగా తీసుకు వెళ్లాడని తెలిసింది.

ప్రస్తుతం నిందితులు ఇద్దరిని అరెస్టు చేసి కోర్టుకు పంపామని, సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ రాజుద్దీన్ చెప్పారు. ఖమ్మం టవున్‌సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ హరి ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు జరుగుతోంది. (క)

ఇండోర్‌లో 'సోయాబీన్' పరిశోధనా సంస్థ

ఇండోర్, ఆగస్టు 6: భారత వ్యవసాయ పరిశోధన మండలి వచ్చే సంవత్సరం ఆరంభంలో సోయాబీన్ పరిశోధన సంస్థను ఇందోర్‌లో ఏర్పాటు చేస్తుంది.

అక్కడకు 10 కి. మీ. దూరంలో ఇండోర్, ఖాండవా రోడ్డు ప్రక్క 63 హెక్టార్ల భూమిని 'సోయాబీన్' పరిశోధనకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం అప్పగించనుంది. పట్టు పంటల విభాగం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎం. వి. రావు తెలిపారు.

భారత వ్యవసాయ పరిశోధన సమితిలో పాంతీయ గోధుమ పెంపకం కేంద్రం అధిపతి శ్రీ పై. ఎం. ఉపాధ్యాయతో పాటు శ్రీ రావు ఆ భూమిని చూచి 'సోయాబీన్' పరిశోధనానంద ఏర్పాటుకు ఆ భూమి చాలా యోగ్యమైనదని చెప్పారు. వచ్చే ఖరీఫ్ కాలంలోనే పరిశోధన సంస్థను ప్రారంభిస్తున్నట్లు తాను తెలిపారు.

గత పది సంవత్సరాలుగా మధ్య ప్రదేశ్‌లో ప్రత్యేకంగా ఇందోర్‌లో సోయాబీన్ పంట ఎక్కువగా పండుతోందని, సాగుజరిగే భూమి లక్ష హెక్టార్ల నుంచి ఇదు లక్షల హెక్టార్లకు పెరిగిందని శ్రీ రావు చెప్పారు.

అమెరికా సహకారంతో త్వరలోనే భూపాల్‌లో సోయాబీన్ సమాచార కర్మాగారాన్ని నిర్మిస్తారు. అక్కడ సోయాబీన్ సమాచారం, పిండిని తయారు చేస్తారు.

ఎట్టాస్టఫర్ ప్రాంతంలో తోటల పెంపకంలో కృషి చేసే సంస్థలు, భూపాల్ సమాచారంలో భూత్వ పరిశోధన కేంద్రాన్ని భారత వ్యవసాయ మండలి త్వరలోనే ఏర్పాటు చేస్తారు.

కొత్తగ్యాస్ కనెక్షన్లు

మచిలీపట్నం, ఆగస్టు 6: భారతదేశంలో 1989 నాటికి 20 మిలియన్లకొత్త గ్యాస్ కుటుంబాలు లభ్యత అవకాశాలుంటాయి. రాబోవు 5 సంవత్సరాలలో వంటగ్యాస్ ఉత్పత్తి పెరుగుతుందని హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషను పెద్ద గ్రామాలకు విస్తరించి డీలర్లను ఏర్పాటు చేసే అవకాశాలున్నట్లు తెలిసింది. మచిలీపట్నంలో ఆయిల్ కంపెనీలు యుస్టుటీ వరకు స్థాపించిన యూనిట్లు క్రింద రు. 174 కోట్లు ఆయిందని, మూడో తెలుస్తోంది. (వి)

క్రీడారంగం: విశాఖజిల్లా జట్టుపై ఎ. పి. విజయం

విశాఖపట్నం, ఆగస్టు 6: జూలై 24 న పార్టు మైదానంలో జరిగిన నాల్గవ అఖిల భారత సుక్సుద్ మెమొరియల్ ఫుట్‌బాల్ పోటీలో ఎ.పి. జట్టు 23—15 స్కోరులో విశాఖజిల్లా జట్టును ఓడించి, టైటిల్‌ను సాధించింది. ఎ.పి. జట్టులో ముగ్గురు అంతర్జాతీయ క్రీడాకారులు వున్నారు. ఆట ప్రథమార్ధంలో స్కోరు 11—9 వుంది. ఎ.పి. జట్టులో తుష్ 10, సురేష్ 5 పాయింట్లు సాధించారు. విశాఖజట్టులో కె.ఎస్. నారాయణ 5, రమణ 4, బాబూరావు 3 పాయింట్లు సాధించారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో పార్టు ట్రస్టు చైర్మన్ శ్రీ ఆర్.కె.ఆర్. గోపాల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. శ్రీ వి.బి.వి. రెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ శ్రీధరన్ స్వాగతం చెప్పారు.

జిల్లా ఫుట్‌బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ డి. సీహెచ్. తిరుపతిరావు నివేదిక చదివారు.

శ్రీ మహమూద్ వందనసమర్పణ చేశారు.

నిజామాబాదులో అంతర్ జిల్లా ఫుట్‌బాల్ పోటీలు

నిజామాబాద్, ఆగస్టు 5: నిజామాబాద్ జిల్లా క్రీడా మండలి ఆధ్వర్యంలో ఈ నెల 23 నుండి 26 వరకు అంతర్ జిల్లాల ఫుట్‌బాల్ పోటీలు స్టేడియంలో జరగనున్నాయి. దరఖాస్తులు గౌరవ కార్యదర్శి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్, లక్ష్మీ థియేటర్ ఉడిపి హోటల్, రైల్వే స్టేషన్ వద్ద నిజామాబాద్ అనే చిరునామాకి పంపవలెను.

సంగారెడ్డిలో స్వయం ఉపాధి కల్పన శిక్షణకు దరఖాస్తులు

సంగారెడ్డి, ఆగస్టు 5: చిన్నతరహా పరిశ్రమ, సర్వీసింగ్, వ్యాపారం మొదలయిన స్వయం ఉపాధి కల్పన (డిపా)లో శిక్షణపొంది పనిచేయాలనుకుంటే సంగారెడ్డిలోని జిల్లా పారిశ్రామిక కేంద్రం కార్యాలయంలో ఇంటర్వ్యూలు 18-31 వ్యవధిలో ఉన్న విద్యార్హతగల నుండి దరఖాస్తులు కోరుతోంది. శిక్షణ పూర్తికాగానే వారికి ఆర్థిక సహాయం అందుతుంది.

గద్వాల వర్తకునికి 6 నెలల శిక్ష

హైదరాబాద్, ఆగస్టు 5: గద్వాలలో జనరల్ మర్చెంట్ శ్రీ కె. చిన్నయ్య కెటికి మెజిస్ట్రేట్ 6 నెలల శిక్షవేసి, 1000 జరిమానా కట్టమన్నారు. పక్కబోర్డులో కాకరకాయ కలిపి అమ్ముతున్నందుకు ఇతనికి పడింది.

ఉగ్రవాదుల దారుణహత్యకాండకు వీడినబడ్డ అనాదలు

పరంగల్, ఆగస్టు 6: "దారిపోడుగు జన కవాలు, జారి పడే బేయికాలు. ఏగోకంతల్లీ—యిల ఎగిరిపడే రాబందులు" అని అంటూడో ప్రముఖ తెలుగు కవి. మనిషిని రాక్షసత్వం రాజ్యంగా మారి తోటి మనిషి జీవితాన్ని ఎంతగా కాట్టాపేస్తుందో శ్రీ ఉట్ల రామిరెడ్డి—శ్రీమతి ప్రేమలమ్మల హత్య ఒక ఉదాహరణగా ప్రజల కనుముందు కదలాడుతుంది.

అల్లి దంపతుల్ని కోల్పోయి అనాథ సంపాదించిన అస్తవి కోల్పోయి, దిక్కులేని అనాథలుగా మిగిలిపోయిన పిల్లలు ఆకాశం వైపు చూస్తూ, తల్లాపిల్లహత్యతో ఎదిగిన దుఃఖంతో జీవితాన్ని గడుపుతున్నారు. మహేశ్వర్, మనోహన్ పదేళ్ళ హైదరాబాద్ సృష్టి కర్త కరయక, బతకాలేదు. పిల్లి అయ్యా, ఘోరం జరిగిపోయిందే అబ్బా అనే దుఃఖ వ్యక్తిని జేశారు. ఆగ్రామస్థులు. అంతేగానీ ఏ ప్రముఖులు కూడా నోరు పెగ్గట్లేదు. హత్యా కాండకు ఖండించలేదు.

సీతారాంపేట గ్రామం గూడూరు తాలూకాలో వుంది. గతనెల 18వ తారీఖున ఆ గ్రామానికి వెళ్లిన శ్రీ ఉట్ల రామిరెడ్డి, ఆయన భార్య శ్రీమతి ప్రేమలమ్మను ఉగ్రవాదులు తమ తుపాకులకు, గొడ్డళ్ళకు బలి చేశారు. గత సంవత్సరం హన్మకొండలో జరిగిన ఇంటి హత్యల తర్వాత మళ్ళీ అంత స్థాయిలో జిల్లాలో భయాందోళనలను సృష్టించింది ఈ హత్యాకాండ. తమ నాయకులు వొద్దాము. సంప్రదింపులకు రండని నమ్మించి గ్రామానికి దగ్గరలో వున్న బాగువద్దకు తీసికెళ్ళి కర్కశంగా కత్తులతో పొడిచి చంపారు. అల్లి దంపతుల్ని అనుసరిస్తూ వెళ్ళిన వారి కుమారుడు మన్మోహన్ రెడ్డి స్వల్పగాయాలతో ప్రాణాలు దక్కించుకున్నాడు. అప్పట్నుంచీ వారి ఇల్లు దుఃఖ సాగరంగా మారిపోయింది. ఇంట్లో ఆక్రోశం, ఏడ్పు జీవితాలకు మిగిలిపోయిన దొక వాస్తవం.

కర్కశ జీవులుగా, కసాయిలుగా మిగిలిపోయిన మన మోహన్ తొమ్మిదవ తరగతి పాస్ అయ్యాడు. హైదరాబాద్ నుంచి ఇంటర్ పాస్ అయిన ఉగ్రవాదుల మరణాయుధాలకు బలయి పోయిన శ్రీ రామిరెడ్డి పెద్ద భూస్వామి కాదు, ధనవంతుడు అంతేకాదు. కలుపితి, స్వార్థ ప్రయోజనాలకు నిలయమైపోయిన రాజకీయాల్లో సాయపడి అంతకన్నా, కాదు. కేవలం రెండెకరాల పొలం రెండు గుడుసు వున్న వొక పూరిపాక వున్న వో సాధారణ రైతు మాత్రమే. గ్రామంలో జరిగే తగవాదు కొట్లాటలు దాకా వెళ్ళకుండా పరిష్కరించి, గ్రామస్థులు ఇబ్బందులకు గురి అవకుండా కాపాడే గ్రామపెద్ద. తమ సమాచారం, పోలీసులకు అందిస్తున్నారనే అనుమానంతో ఉగ్రవాదులకు బలి అయ్యాడు

1959లో శ్రీ రామిరెడ్డి తనకుటుంబంతో సహా స్వస్థలమైన ఇర్లెంద (వర్ధన్నపేట తాలూకా)ను వొదిలేసి నీటిపారుదలకు వచ్చి స్థిరపడినాడు. నీటిపారుదలలో 4 ఎకరాల భూమిని కొని కష్టించి పనిచేసి వందస్తూ మంచి పేరును సంపాదించుకున్నాడు. ఆ కారణంగానే 1964లో ఆ గ్రామానికి సర్పంచ్‌గా ఎన్నికయ్యాడు. కంపకొట్టే రాజకీయాల్లో తానుకొనసాగలేనని భావించి సర్పంచ్ పదవికి రాజీనామా చేశాడు.

నీతి, నిజాయితీలకు గౌరవ మిచ్చే వ్యక్తిగా, ధనిక పేద అరతమ్యాలు లేకుండా అందరినీ ఆదరించేవ్యక్తిగా రామిరెడ్డి పేర్కొన్నారు. ఆ గ్రామస్థులు. ఎన్నికల్లో నామినేషన్ వేసి ఓడిపోయిన శ్రీ రామిరెడ్డి పెద్ద భూస్వామి కాదు, ధనవంతుడు అంతేకాదు. కలుపితి, స్వార్థ ప్రయోజనాలకు నిలయమైపోయిన రాజకీయాల్లో సాయపడి అంతకన్నా, కాదు. కేవలం రెండెకరాల పొలం రెండు గుడుసు వున్న వొక పూరిపాక వున్న వో సాధారణ రైతు మాత్రమే.

1970లో గూడూరు తాలూకా గోపాలపురంలో ఎడుగు కాల్పులో "వాన్కిన్న జళ్ళ"లోని 5 మంది తీవ్రవాదులు దళాయికుడు వాన్కిన్న పనిపోయాడు. తమను గూర్చిన రహస్య వివరాలని రహస్య స్థావరాలని రామిరెడ్డిపోలీసులకు తెలిపాడన్న అపోహ తీవ్రవాదులకు కలిగింది. అప్పట్నుంచీ రామిరెడ్డి కుటుంబంపై హత్యా ప్రయత్నాలు. దాడులు జరిగినంత ప్రాణాలతో మయ్యాయి.

1980లో తీవ్రవాద నాయకుడు పాలడుగు కృష్ణ హత్య జరిగింది. దానికికూడా రెడ్డి కారణమని తీవ్రవాదులు భావించి రెడ్డి కుటుంబాన్ని హత్య చేయాలని పోలీసు అధికారులు చెప్పాడు.

ముగ్గురుకూతుళ్ళు, ఒక కొడుకువున్న శ్రీ రెడ్డి, శ్రీమతి ప్రేమలమ్మ హత్య కావటానికి ఇదికొండు రోజుల ముందే ఒక కూతురు పెళ్ళి చేశారు. కాళ్ళ పారాణి ఆరకముందే ఇంట్లో రెండు శవాలు కుప్పగిలవు జరిగింది. సన్నాయి నాదాలతో మార్మోగిన ఆ కుటుంబం రోదన ధ్వనులతో కలయిపైపోయింది. పెళ్ళికి చేసిన రూ. 11000 అప్పు ఆ ఇద్దరు పిల్లలపై భారమై పడింది. "ఎవరూ దిక్కూలేని వాళ్ళకి వారి అలా పాలా ఎవరు బతికిస్తారు: అంతం లేదా ఈ మారణ హోమాగ్నికి" అంటూ తలో గానం చేసిన వారవిత గుర్తిస్తుంది రామిరెడ్డి కుమారుడు సంతానాన్ని మూర్తి. (వి.)

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి తె. దే. కృషి

ఖమ్మం, ఆగస్టు 6: తెలుగుదేశం ప్రభుత్వం గిరిజన తాండాలతో లాంటి తక్కువ వెనుకబడిన కోలిక పోయిండా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, బడుగుహీన వర్గాల అభ్యున్నతికి గట్టి కృషి చేస్తున్నదని మంత్రి శ్రీ మహమ్మద్ వకీల్ అన్నారు.

ఇల్లందుకి 40 కి. మీ. దూరంలో గల గుండ్రాపూడిలో గుండ్రాపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు లాంచ సభ్యుడు, మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ రామభూపాల్ చౌదరి అధ్యక్షత వహించారు.

ఈ పథకానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ రూ. 101 లక్షలు సబ్సిడీగా ఇస్తోంది. పథకం పూర్తి అయితే ఈ గ్రామం కేంద్రాల 600 ఎకరాలకు సాగునీటి సదుపాయం కలిగినట్లవుతుంది.

ఐ.టి.డి.పి. పథకాలకు చెందిన 105 కుటుంబాలు లబ్ధి పొందగలవు.

ఏటూరునాగారం శ్రీ అగర్వాల్ మాట్లాడుతూ జిల్లాలో 190 గొట్టపు బావులు పూర్తి అయ్యాయనీ, వీటివల్ల 3000 ఎకరాలు సాగులోకి వచ్చాయనీ అన్నారు. మరో 190 గొట్టపు బావులు తవ్వడం దాదాపుగా పూర్తి అయ్యాయనీ విద్యుత్ సరఫరాయే కలుపవాయి అనీ అన్నారు. విద్యుత్ సరఫరా లభించగానే మరో 6 వేల ఎకరాలు సాగులోకి రాగలవన్నారు.

పోడు పాడుపడిన అభివృద్ధి కార్పొరేషన్ వీడ్ ఇంజనీర్ శ్రీ జి. కృష్ణారావు మాట్లాడుతూ ఇరజాపల్లి గ్రామం వద్ద 25 లక్షల ఖర్చుతో మరోప్రతిపాదిత పథకం కూడా చేపట్టబడగలదనీ, తుంగభద్ర పరక్కడ నీటిని పీకలంపడం ద్వారా దాదాపు 1000 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించబడగలదనీ అన్నారు.

పేపరుకోటా తీసుకోవటంలో ప్రభుత్వం అలసత

హైదరాబాద్, ఆగస్టు 5: పేపరుకోటా తగ్గించడం మాట వాస్తవమే కాని అందులోకూడా రాష్ట్ర ప్రభుత్వం వాటిగోవటం మాత్రమే తీసుకోవడ్యిందీ పరిశీలనంగా వోట పుస్తకాలకు పాఠ్య పుస్తకాలకు కొరత ఏర్పడి బ్లాక్ మార్కెట్ వ్యాపారం బాగా సాగడానికి అనుకూలమైందని కాంగ్రెస్ (ఐ) శాసన పక్ష నాయకులు శ్రీ కె. రోశయ్య అన్నారు.

పేపరు తీసుకోవటంలో నిబంధనలకు భంగం కాదని స్టాకు ఏర్పాట్ల విషయంలో లోపమని ఆయన అన్నారు.

హిందీ పరీక్షలు ప్రవేశపత్రాలు

హైదరాబాద్, ఆగస్టు 6: ఈ నెల ఎన్నోతేదీ నుండి ఆదివారం నాడు జరగనున్న దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్ర వారి ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష హిందీ పరీక్షల ప్రవేశ పత్రాలు. హాల్‌టికెట్లు, ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఆయా కేంద్రాలకు పంపడమైనవి, పరీక్షార్థులు తమ తమ ప్రవేశ పత్రాలను ఆయా కేంద్ర వ్యవస్థాపకుల నుండి పొంద వచ్చును.

లోక్‌దళ్ నాయకుడు ఇం[illegible]

[illegible], ఆగస్టు 6: శ్రీ కేదార్‌సింగ్ వాయకత్వాన్ని [illegible] బంగాల్‌కు చెందిన 18 మంది లోక్‌దళ్ నాయకులు ఇందిరా కాంగ్రెస్‌లో చేరినట్లు పి. సి. సి. (ఐ) అధ్యక్షుడు అనంత్ గోపాల్ షుఖ్లీ పత్రికల వారికి తెలియజేశారు.

బిలిస్తాన్ వాదులకు భారత వ్యతిరేక వర్గాల మద్దతు

లండన్, ఆగస్టు 6: బిలిస్తాన్ వాదులు వారికి ఇక్కడి భారత వ్యతిరేక వర్గాలు అన్ని మద్దతు యిస్తున్నాయి. ఈ వర్గాలలో అవ్వన్ తిరుగుబాటుదారులు, జమ్మూ-కాశ్మీర్ విమోచన సంఘటన వారూ వున్నారు. వీరంతా బిలిస్తాన్ పెద్ద ఎత్తున భారత వ్యతిరేక ప్రచారం సాగిస్తున్నారు.

బిలిస్తాన్ నాయకుడన్నవి తనకు తాను ప్రకటించుకున్న డా. జగజిత్‌సింగ్ చౌహాన్ పోలియన్ రాయబార కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ప్రదర్శనలో అవ్వన్ కార్యకర్తలు, జమ్మూ-కాశ్మీర్ విమోచన సంఘటన ప్రతినిధులు మానవ హక్కుల కోసం పోరాటం జరుగుతున్నాయంటున్న మహిళా సంస్థల వారూ వున్నారు.

లండన్‌లోని సిక్కు ఉగ్రవాదుల అణచివేతలో "రవ్వన్ల కుమ్మక్కు"ను విరసనగా ఈ ప్రదర్శనలు నిర్వహించ జరుగుతున్నాయని డా. చౌహాన్ ప్రకటించారు.

లండన్‌లోని అవ్వన్ తిరుగుబాటు నాయకుడొకడు న్యూయార్క్‌లో జరిగిన అంతర్జాతీయ సిక్కు సదస్సుకు వెళ్ళారు.

లండన్‌లో సైనికబర్యకు అందింది బిలిస్తాన్ తీర్మానం గమనిస్తే న్యూయార్క్ సమావేశంలో బ్రిటన్‌లోని శ్రీలంక తమిళ యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ సీనియర్ ప్రతినిధి ఒకరు కూడా హాజరైనట్లు తెలిసింది.

పోలియట్ రాయబారి కార్యాలయం ముందు ప్రదర్శనలు జరుపుటకు స్కాట్లండ్ యార్డ్ తమకు అనుమతి యిచ్చిందని డా. చౌహాన్ అన్నారు. ఈ కార్యాలయం లండన్‌లోని భారత హైకమీషనర్ నివాసానికి చేరువలోనే వుంది.

ఇదిలా వుండగా భారత రాయబార కార్యాలయం ముందు సిక్కుల ప్రదర్శనలు విలువు చేయబడ్డాయి. ఇక్కడ జరిగే ప్రదర్శనలలో యువతను ప్రకాశంగా వుండమని అడుపు యటం కష్టం కావచ్చని అందువల్ల ప్రదర్శనలు విలువు చేయటం జరిగిందని డా. చౌహాన్ అన్నారు.

ఇలాంటి ప్రదర్శనలు లండన్‌లో వారాలలో జరిగాయి. లండన్‌లో సైనిక వర్గాల ముందు కూడా పోలీసుల అనుమతితో ఈ ప్రదర్శనలు జరుగుతూ వచ్చాయి.

లండన్‌లో ఆకాలం కొర్కాంతక మద్దతుగా ఇక్కడి సిక్కు వర్గాల ప్రతి గురువారం ప్రదర్శనలు జరుపుతూ వచ్చాయి.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

1984 దీపావళి కథల పోటీ

మొత్తం రు.6,600ల బహుమతులు

ఎప్పటిలాగే ఈసారి కూడా దీపావళికి కథానికల పోటీ పెడుతున్నాము..... పోయినేడాదిలాగే ఈసారి కూడా సంపాదకుని ఎన్నికలో ఉత్తమంగా వచ్చిన 8రు కథలను 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' దీపావళి సంచికలో, 8 తరువాతి సంచికలో వేస్తాము. అటు తరువాత పాఠకుల బాలట్ నిర్వహిస్తాము.

ముగింపు తేదీ:→ 20-8-'84 సోమవారం

పోటీలో ఎన్నికైన 8రు కథలకు ఒక్కొక్కదానికి రు. 650/-లుచొప్పున బహుమతులు ఇస్తాము. అటు తరువాత బాలట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో వచ్చిన మరాడు కథలకు రు. 700/-, రు. 600/-, రు. 500/-ల మంతున అదనపు బహుమతులు యివ్వడమేగాక మిగిలిన మరాడు కథలకు రు. 300/-ల చొప్పున మూడు కన్సోలేషన్ బహుమతులు అందజేస్తాము.

నిబంధనలు

* కథనాలకు ఆంధ్ర సచిత్ర వార పత్రికలో నాలుగు పేజీలు మించకుండా ఉండాలి. 12 ఫుల్‌స్కాపు పుటలకు మించకుండా రాస్తే బాగు. నిరాతో తీక బాగ్ పెక్‌తో రాయ వచ్చు. నిడివి ఎక్కువ అయిన కథలకు బహుమతి రాగల అవకాశాలు చాలా తక్కువ అని గమనించాలి.
* కథా వస్తువు తెలుగు వారి సామాజిక జీవితానికి సంబంధించి వుండాలి.
* అనువాదం, అనుసరణ, అనుకరణ, కాపీ కథలు పంపకూడదు. ప్రసారమైన, ప్రచురణ అయిన లేదా ఇతర పత్రికలకు పంపబడి పరిశీలనలో వున్న కథలు అసలే పంపకూడదు.
* పై అంశాల మేరకు హామీ పత్రం ప్రతి కథతోపాటు విధిగా వుండి తీరాలి. కలం పేరు వాడినా అసలు పేరు, యింటి పేరు సహా పూర్తిగా విడివిడి స్పష్టంగా పూర్తి చిరునామాతో పాటు అందిన కథలనే పరిశీలించ వీలవుతుంది.
* కథలతోపాటు రచయితల పేర్లు వడంవు. బాలట్ తరువాత వారి పరిచయంతోనే వేస్తాము.
* రచనలపై పేరులు వేస్తే రచయితలే బాధ్యత వహించవలసి వుంటుంది.
* పోటీలో నెగ్గిన కథల రచయితలు తమ ఫొటో, జీవిత విశేషాలు మొదలైన వాటిని పంపి వాటి ప్రచురణకు అంగీకరించాలి.
* ముగింపు తేదీ దాటిన తరువాత అందిన కథలను మామూలు ప్రచురణకు వీలు వెంబడి పరిశీలిస్తాము. పోటీకి పంపిన కథలను ఎట్టి పరిస్థితులలోను తిప్పి పంపలేము. కొట్టి రచనలతో పాటు స్వంత చిరునామాకల స్టాంపులు అతికించిన కవరు పంపవలసి వుంటుంది.

—సం॥

ఉడ మారిండి జరిగిన శిశువుకు మరొక శస్త్రచికిత్స

లండన్, ఆగస్టు 5: గుండె మార్పిడి శస్త్ర చికిత్సకు గురిఅయిన పసికూనకు ఎంతో పెద్ద శస్త్రచర్య జరిగి ప్రస్తుతం క్లిష్ట పరిస్థితిలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో చిల్లికిగాలు చేసిన హార్ట్ ఆస్పత్రికి రెండు గంటల శస్త్ర చర్య జరిగింది.

హార్ట్‌లాప్ అనే పసికూన పుట్టి 12 రోజులయింది. ఈ చిల్లి పుట్టుకతోనే ఉండి ఉండుచున్నది. ఆస్పత్రి ప్రతినిధి ఒకరన్నారు. గుండె శస్త్ర చికిత్సకు దీనికి సంబంధం లేదని కూడా ఆయన అన్నారు.

తీవ్ర భద్రతా విభాగంలో అతిక్రమణ అనుక్షణం గమనిస్తున్నారు. ప్రతికి బట్టి కదులుతుందని చెప్పలేనంగాని చాలా వేగం పడుతున్నాం. అన్నారయన.

ఈ శస్త్ర చర్యలో చిల్లిఉన్నచోట కత్తిరించి తిరిగి అతకడం జరిగింది.

ఈ బిడ్డకు ఇంతకుముందు ఎంతోమంది గుండెను అతికారు. ఆ పాప గుండె ఎడం భాగం లేనందువలనదాని తీసి ఈ బిడ్డకు అతకడం జరిగింది. వ సి పాపకు ఇలా గుండె ఎలార్పిడి చేయడం ప్రపంచంలో ఇదే మొదటిది.

పిల్లలు వారి తల్లిదండ్రుల ఆస్తి కాదు

ఇంగ్లండ్‌లో ఇటీవల జరిగిన ఒక సర్వే ప్రకారం పిల్లలు వారి తల్లిదండ్రుల ఆస్తి కాదని 70 శాతం మంది అభిప్రాయపడ్డారు. "ఆంధ్రపత్రిక" విలేకరి.

వ్యవసాయ మార్కెట్ కమిటి కొత్త పాలక వర్గం

అలేరు, ఆగస్టు 6: అలేరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా వంగపల్లి సర్పంచు శ్రీ జి. రంగారెడ్డి ఈ నెల 1 వ తేదీన ఎమిదీ బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఆర్. కాశీనాథరావు అలేరుకు బాధ్యత అప్పగించారు.

శ్రీయుతులు ఎం. అనంతగిరి (అలేరు) వి. రాంరెడ్డి (తుర్కపల్లి) కటికయాదాల్ (యాదగిరిగుట్ట) బాడబుద్దిరెడ్డి (కొలనుపాక) లక్ష్మీనారాయణ మాటూరు దాసు సర్వయ్య (ఆలేరు), బిరిదిశంకరయ్య (రాజాపేట) కె. బాల్ రెడ్డి రామాపేట వి. శ్రీ బి. నారాయణ రెడ్డి (ఇక్కిరి) మందాడి రాజేందర్ (అలేరు) మలిగురాపు వాదం (అలేరు) లను ప్రభుత్వం డైరెక్టర్లుగా నియమించింది. వీరుగాక భువనగిరి మార్కెటింగ్ కమిటి చైర్మన్ శ్రీ ఎం. ప్రభాకరరావు, అలేరు సర్పంచు శ్రీ జి. సుధాకరరెడ్డి అలేరు వికర్సరి అధికారి సభ్యులుగా ఉన్నారు. కాశీనాథరావు, అలేరు సమితి మేనేజర్ డైరెక్టర్ పదవీకాలం మూడేళ్ళు.

ఈ సందర్భంగా జరిగిన సభకు అలేరు సమితి అధ్యక్షులు శ్రీ వి. నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు.

అలేరు సమితి ఉపాధ్యక్షులు శ్రీ పై. రాంరెడ్డి (తుర్కపల్లి) మరిగిరి యాదగిరి, నల్లగొండజిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి డిప్యూటి డైరెక్టర్ శ్రీ ఆర్. కాశీనాథరావు, అలేరు సమితి మేనేజర్ శ్రీ పి. మధుసూదనరావు ప్రసంగించారు. (కం)

జపాన్‌కు చెందిన గుర్తుతో పుస్తకాలు జమ్మూపబ్లిక్స్‌లో స్వర్ణకరం గెలుచుకున్నారు